



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 331 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 5 ఆగస్టు 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE :331 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 5 AUGUST 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

# సెప్టెంబర్ 1 నుంచి కొత్త బార్ పాలసీ

- ఆదాయం కాదు, ఆరోగ్యమే ముఖ్యం: ఏపీ కొత్త బార్ పాలసీపై సీఎం చంద్రబాబు
- ఆదాయం కన్నా ప్రజల ఆరోగ్యానికే ప్రాధాన్యం
- పేదల కుటుంబాలు నష్టపోకుండా చూడాలన్న సీఎం
- గీత కార్మికులకు బార్లలో 10 శాతం రిజర్వేషన్
- లాటరీ పద్ధతి ద్వారా బార్ లైసెన్సుల కేటాయింపు
- సెప్టెంబర్ నాటికి రాష్ట్రవ్యాప్తంగా నాటుసారా నిర్మూలన లక్ష్యం



**పెన్ పవర్ డెస్క్:**మద్యం పాలసీ అనగానే దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలైనా ఆదాయం గురించి చూస్తాయని... కానీ మద్యం పాలసీ అంటే ఆదాయమే కాదని.. ప్రజల ఆరోగ్యమే ముఖ్యమనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఆల్కహాల్ కంటెంట్ తక్కువ ఉన్న మద్యం ద్వారా మద్యం వినియోగదారుల ఆరోగ్యాన్ని చాలా వరకు కాపాడవచ్చు అని సీఎం అన్నారు. మద్యం పాలసీ అంటే ఆదాయం మాత్రమే అని భావించొద్దని...ప్రజల ఆరోగ్యాలు ప్రధానమైన అంశమనే విషయాన్ని కూడా గుర్తుపెట్టుకోవాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాణ్యత లేని మద్యం కారణంగా కొన్ని లక్షల కుటుంబాలు నష్టపోయాయన్న విషయాన్ని సీఎం గుర్తుచేశారు. పేదల ఇల్లు, ఒళ్లు గుల్ల కాకుండా చూడాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారు.

సోమవారం నాడు సీఎం చంద్రబాబు సచివాలయంలో అబ్కారీ శాఖపై సమీక్ష చేపట్టారు. మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ప్రస్తుతం ఉన్న బార్ పాలసీ గడువు తీరడంతో.... సెప్టెంబర్ 1 నుంచి కొత్త పాలసీ రావాల్సి ఉంది. అధికారులు సీఎంకు కొత్త పాలసీపై ప్రతిపాదనలు వివరించారు. మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన నివేదిక, ప్రతిపాదనల ఆధారంగా కొత్త పాలసీకి రూపకల్పన చేసినట్లు సీఎం తెలిపారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 840 బార్లు ఉన్నాయి. కొత్త పాలసీలో లాటరీ పద్ధతి ద్వారా బార్లకు అనుమతులు ఇస్తారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ.35 లక్షలు, 5 లక్షల లోపు జనాభా ఉంటే రూ.55 లక్షలు, 5 లక్షల పైన జనాభా ఉంటే రూ.75 లక్షల చొప్పున లైసెన్స్ ఫీజు ఏడాదికి పెట్టాలనే ప్రతిపాదన మంత్రివర్గ ఉప సంఘం నుంచి వచ్చింది. కొత్త పాలసీలో అప్లికేషన్ ఫీజ్, లైసెన్స్ ఫీజు ద్వారా రూ.700 కోట్ల ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేశారు. ప్రతి బార్ కు కనీసం 4 అప్లికేషన్లు రావాలనే నిబంధనను పెట్టనున్నారు. బార్ పాలసీలో కూడా గీత కులాలకు 10 శాతం బార్లు దక్కేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. లిక్కర్ షాపుల్లో ఎలా అయితే 10 శాతం వారికి ఇచ్చారో... అదే విధంగా బార్లలో కూడా ఆ వర్గాలకు బార్లు కేటాయించనున్నారు.

పొరుగు రాష్ట్రాల పరిధిలో సరిహద్దుల్లో లిక్కర్ సేల్స్ పెరగడానికి గల కారణాలు కూడా అధికారులు సీఎంకు వివరించారు. ఏపీలో రేట్లు తగ్గడం, అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉండడం, నాణ్యమైన మద్యం దొరకడంతో మన రాష్ట్రానికి చెందిన మద్యం వినియోగదారులు ఇక్కడే మద్యం కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. దీంతో మన దగ్గర సరిహద్దు ప్రాంతాల్లోని లిక్కర్ షాపుల్లో సేల్స్ పెరగగా.... పొరుగు రాష్ట్రాల్లో సేల్స్ తగ్గాయని అధికారులు తెలిపారు. గతంలో మన రాష్ట్రంలో నాణ్యమైన మద్యం లేకపోవడం, అధిక ధరలు, మంచి బ్రాండ్లు దొరక్క పోవడం వల్ల ఇక్కడి వాళ్లు పొరుగు రాష్ట్రాలకు వెళ్లి మద్యం తాగేవాళ్లని గుర్తు చేశారు. మరోవైపు దీన్ని సొమ్ము చేసుకోవడానికి అక్రమంగా ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చే వాళ్లని... ఇప్పుడు ఆ సమస్య లేకుండా పోయిందని అధికారులు చెప్పారు. అయితే ఇప్పుడు 12 జిల్లాల్లో పూర్తి స్థాయిలో ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటించామని... ఈ నెలలో మరో 8 జిల్లాలను ఇల్లిసిట్లీ డిస్టిల్డ్ లిక్కర్ ( ఐడి లిక్కర్) ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని చెప్పారు. సెప్టెంబర్ నాటికి మిగిలిన 6 జిల్లాలను కూడా ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని అధికారులు సీఎంకు తెలిపారు.

## ఆదోని హైస్కూల్లో 'నో అడ్మిషన్' బోర్డు చూసి చాలా ఆనందించాను

- ఆదోని ప్రభుత్వ స్కూల్లో 'నో అడ్మిషన్ల' బోర్డు ఏర్పాటు
- ఈ ఏడాది 400 మందికి పైగా కొత్తగా చేరిక
- మొత్తం 1,725కి చేరిన విద్యార్థుల సంఖ్య
- స్కూల్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించిన మంత్రి నారా లోకేశ్
- ప్రభుత్వ విద్యపై పెరిగిన నమ్మకానికి ఇదే నిదర్శనమన్న మంత్రి
- ప్రతి స్కూల్లోనూ ఇదే పరిస్థితి రావాలని ఆకాంక్ష



**పెన్ పవర్ డెస్క్:** ప్రభుత్వ పాఠశాలలు అంటే ఒకప్పుడు చిన్నచూపు చూసే పరిస్థితి నుంచి, ఇప్పుడు సీట్లు దొరకని స్థాయికి చేరుతున్నాయి. దీనికి నిదర్శనంగా నిలుస్తోంది ఆదోనిలోని మున్సిపల్ నెహ్రూ మెమోరియల్ హైస్కూల్. ఈ పాఠశాలలో ప్రవేశాలు పూర్తవడంతో ఏకంగా 'నో అడ్మిషన్' అంటూ బోర్డు పెట్టడం పట్ల రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే, ఆదోని నెహ్రూ మెమోరియల్ హైస్కూల్లో ఈ విద్యా సంవత్సరంలో రికార్డు స్థాయిలో విద్యార్థులు చేరారు. ఇప్పటికే పాఠశాల సామర్థ్యం మేరకు 1,725 మంది విద్యార్థులు ఉండగా, ఈ ఒక్క ఏడాదే అన్ని తరగతుల్లో కలిపి 400 మందికి పైగా కొత్త విద్యార్థులు చేరారు. దీంతో ఇకపై కొత్త అడ్మిషన్లు తీసుకునే అవకాశం లేకపోవడంతో పాఠశాల యాజమాన్యం 'నో అడ్మిషన్' బోర్డును ప్రదర్శించింది.

ఈ విషయంపై స్పందించిన మంత్రి నారా లోకేశ్, ప్రభుత్వ విద్యపై ప్రజల్లో పెరుగుతున్న నమ్మకానికి ఆదోని పాఠశాలే ఒక చక్కటి ఉదాహరణ అని పేర్కొన్నారు. "నో అడ్మిషన్ బోర్డు చూసి చాలా ఆనందించాను. అడ్మిషన్లు ముగిశాయని చెబుతున్నా, 'మా ఒక్క పిల్లాడినైనా చేర్చుకోండి సార్' అని తల్లిదండ్రులు

వివరాలు 2లో..

## విద్య ఒక్కటే సనాతన బానిసత్వాన్ని అంతం చేస్తుంది..

### కమలహాసన్ సంచలన వ్యాఖ్యలు

- నటుడు సూర్య విద్యా సంస్థ అగరం ఫౌండేషన్ కార్యక్రమంలో కమల్ వ్యాఖ్యలు
- విద్య లేకుండా గెలవడం సాధ్యంకాదన్న నటుడు
- విద్యార్థుల వైద్య విద్య కలలను 'నీట్' నాశనం చేసిందని ఆరోపణ



**పెన్ పవర్ డెస్క్:**సనాతన బానిసత్వాన్ని అంతం చేయగల ఏకైక ఆయుధం విద్యేనని ప్రముఖ సినీ నటుడు, రాజ కీయ నాయకుడు కమల హాసన్ పేర్కొన్నారు. సినీ నటుడు సూర్య విద్యా స్వచ్ఛంద సంస్థ అగరం ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

వివరాలు 2లో..

## కాళేశ్వరం ప్రాజెక్టుపై అప్పులు...

### తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం కీలక సూచన

- కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేస్తే అప్పులపై వడ్డీని తగ్గించే అంశం పరిశీలిస్తామని హామీ
- ప్రాజెక్టు రుణాల పునర్వ్యవస్థీకరణ కోసం తెలంగాణ నుంచి వినతులు వచ్చాయన్న కేంద్రం
- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం



**పెన్ పవర్ డెస్క్:**కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసిన తర్వాత అప్పులపై వడ్డీని తగ్గించే అంశాన్ని పరిశీలిస్తామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. రుణాల చెల్లింపు, రీషెడ్యూల్ మార్పులు చేస్తే ఆర్బీఐ నిబంధనల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు ఖాతా స్టాండర్డ్ నుంచి సబ్ స్టాండర్డ్‌కు డౌన్ గ్రేడ్ అవుతుందని కేంద్ర ఆర్థిక శాఖ తెలిపింది. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అడిగిన ప్రశ్నకు లోక్‌సభలో కేంద్ర

వివరాలు 2లో..

## ఇవేం మాటలు?... రాహుల్ గాంధీపై సుప్రీంకోర్టు ఆగ్రహం

- చైనాతో సరిహద్దులో భారత సైన్యం సరిగా పోరాడలేదన్న రాహుల్
- పరువు నష్టం కేసు దాఖలు చేసిన బీజేపీ నేత
- ఈ కేసుపై స్టే ఇచ్చిన అత్యున్నత న్యాయస్థానం
- ఆచితూచి వ్యాఖ్యలు చేయాలంటూ రాహుల్ కు హితవు




**పెన్ పవర్ డెస్క్:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత సైన్యం గురించి చేసిన వ్యాఖ్యలపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. "దేశభక్తి ఉన్న ఏ భారతీయుడూ ఇలాంటి వ్యాఖ్యలు చేయడు" అని కోర్టు అభిప్రాయపడింది. అయితే, ఈ వ్యాఖ్యలకు సంబంధించిన పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి తాత్కాలిక ఊరట లభించింది. ఇటీవల ఒక కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, "మన భారత ఆర్మీ చైనా సరిహద్దులో సరైన విధంగా పోరా డలేదు" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నాయకుడు ఒకరు రాహుల్ గాంధీపై పరువు నష్టం కేసు దాఖలు చేశారు. ఈ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు రాహుల్ గాంధీ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపట్టింది. అయినప్పటికీ, కోర్టు ఈ కేసుపై స్టే జారీ చేసింది. రాహుల్ గాంధీ తరపున వాదించిన న్యాయవాది, ఆయన వ్యాఖ్యలను వక్రీకరించారని, సైన్యాన్ని అవమానించే

వివరాలు 2లో..

## పార్లమెంటు భవనంలోకి నిజమైన ఆవును తీసుకెళ్లాలి



- ప్రభుత్వం ఆలస్యం చేస్తే పార్లమెంటుకు గోవులను తరలిస్తామని హెచ్చరిక
- గోవును 'రాష్ట్రమాత'గా ప్రకటించి, గోవధను పూర్తిగా నిషేధించాలని విజ్ఞప్తి
- గో సంరక్షణకు మద్దతిచ్చే అభ్యర్థులకే ఓటు వేయాలని ప్రజలకు పిలుపు
- ప్రతి నియోజకవర్గంలో 'రామధామ్' పేరుతో గోశాలలు ఏర్పాటు చేయాలని సూచన

వివరాలు 2లో..

## రాష్ట్రపతితో ప్రధాని, హోంమంత్రి వరుస భేటీలు.. జమ్ము కశ్మీర్ కోసమా?

- రాష్ట్రపతితో గంటల వ్యవధిలో భేటీ అయిన ప్రధాని, హోంమంత్రి
- జమ్ము కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ కోసమంటూ ప్రచారం
- ఆర్టికల్ 370ను రద్దు చేసి ఆరేళ్లు

**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా వరుసగా సమావేశ మయ్యారు. ఆదివారం గంటల వ్యవధి.లోనే వీరు రాష్ట్రపతితో భేటీ అయ్యారు. ఈ వరుస సమావేశాలపై అధికారిక

వివరాలు 2లో..




## ప్రతి భారతీయుడి ప్రశ్నలకు మోదీ ప్రభుత్వం సమాధానం అదే

- తిరస్కరించు, దృష్టి మరల్చు, అబద్ధం చెప్పు, సమర్థించు అనే విధానం అనుసరిస్తోందని ఎద్దేవా
- మన సైనికులు దేశం కోసం వీరోచితంగా పోరాడి ప్రాణాలను త్యాగం చేశారన్న రమేశ్
- చైనా మన భూభాగంలోకి చొరబడలేదని ప్రధాని క్లీన్ చిట్ ఇచ్చారని ఆరోపణ

**పెన్ పవర్ డెస్క్:** దేశభక్తి కలిగిన ప్రతి భారతీయుడు అనేక ప్రశ్నలు లేవనెత్తినప్పటికీ, సమాధానాలు ఇవ్వడానికి బదులు, మోదీ ప్రభుత్వం గత ఐదేళ్లుగా 'తిరస్కరించు, దృష్టి మరల్చు, అబద్ధం చెప్పు, సమర్థించు' అనే విధానాన్ని అనుసరిస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ విమర్శించారు. 2020లో గాల్వాన్ లోయలో మన సైనికులు దేశం కోసం వీరోచితంగా పోరాడి ప్రాణాలను త్యాగం చేశారని ఆయన అన్నారు. కానీ ఆ తర్వాత మాట్లాడిన ప్రధానమంత్రి,

వివరాలు 2లో..



## రేవంత్ ప్రభుత్వం బీజేపీపై నెపం నెట్టి తప్పించుకోవాలనుకుంటోంది

### నిరాహారదీక్ష సందర్భంగా కవిత




- బీసీ రిజర్వేషన్ల కోసం నిరాహారదీక్షను ప్రారంభించిన కవిత
- ముస్లింలను మినహాయించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్
- ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో బిల్లు పెట్టాలన్న కవిత

వివరాలు 2లో..

## కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ విజయవంతం

- చిత్తూరు జిల్లాలో తొలి ఆపరేషన్ కుంకీ విజయవంతం
- పంటలను నాశనం చేస్తున్న ఏనుగులను తరిమికొట్టిన కుంకీలు
- సరిహద్దు రైతులకు ఇది పెద్ద భరోసా అన్న పవన్ కల్యాణ్
- ఆపరేషన్ విజయవంతం చేసిన అటవీ సిబ్బందికి అభినందనలు
- కుంకీలను ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి కృతజ్ఞతలు
- తదుపరి ఆపరేషన్ పుంగనూరులో చేపట్టేందుకు ఏర్పాట్లు



వివరాలు 2లో..

# పార్లమెంటు భవనంలోకి నిజమైన ఆవును తీసుకెళ్లాలి

కొత్త పార్లమెంటు భవనంలోకి సజీవమైన గోవును తీసుకెళ్లి, దాని ఆశీస్సులు పొందాలని శంకరాచార్య స్వామి అవిముక్తేశ్వరానంద డిమాండ్ చేశారు. నాడు పార్లమెంటులోకి ప్రవేశించేటప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతిలో పట్టుకున్న రాజదండం (సెంగోల్)పై ఆవు ప్రతిమ ఉన్నప్పుడు, నిజమైన ఆవును ఎందుకు లోపలికి తీసుకెళ్లకూడదని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకపోతే, దేశవ్యాప్తంగా గోవులను సేకరించి పార్లమెంటుకు తరలిస్తామని ఆయన హెచ్చరించారు.
ఢిల్లీలో విలేకరులతో మాట్లాడిన ఆయన, గోవుకు సంబంధించిన పలు కీలక డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. గోవును 'రాష్ట్రమాత'గా ప్రకటించాలన్న డిమాండ్‌కు తమ ధర్మ సంసద్ ఆమోదం తెలిపిందని వెల్లడించారు. భారతదేశంలో గోవధను పూర్తిగా నిషేధించాలని, ప్రస్తుత పాలకులు ఈ విషయంలో తమను సంతృప్తిపరచలేదని ఆయన వ్యాఖ్యానించారు. "పాలు ఇచ్చే ఆవులను వధిస్తుంటే అమృత కాల ఉత్సవాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉంది" అని ఆయన అన్నారు.
గో సంరక్షణ కోసం దేశవ్యాప్తంగా ఒక ఉద్యమం చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 100 గోవులతో 'రామధామ్' పేరుతో ఆశ్రయ కేంద్రాలు నిర్మించాలని ప్రతిపాదించారు. గోవుల సంరక్షణ చేపట్టే వారికి ఆర్థిక ప్రోత్సాహకాలు అందించాలని సూచించారు. ఉదాహరణకు, 100 ఆవులను సంరక్షించే వ్యక్తికి నెలకు రూ. 2 లక్షలు ఇవ్వాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో గో సంరక్షణకు, సంబంధిత చట్టాలకు మద్దతిచ్చే అభ్యర్థులను మాత్రమే ప్రజలు ఎన్నుకోవాలని శంకరాచార్య కోరారు. అదేవిధంగా, మహారాష్ట్ర ప్రభుత్వం గోవును గౌరవించేందుకు ఒక ప్రత్యేక ప్రోటోకాల్‌ను రూపొందించాలని, దానిని ఉల్లంఘించిన వారికి కఠిన జరిమానాలు విధించాలని డిమాండ్ చేశారు.

## ఎడిటర్ వ్యూ

### ఊపు కనిపిస్తుంది కానీ.. గ్రౌండ్ లెవెల్ లో లేనట్లుందిగా?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ జిల్లా పర్యటనల్లో ఊపు కనిపిస్తుంది. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం వైసీపీ గత ఐదేళ్ల పాలనపై మాత్రం ప్రజల మనసుల నుంచి తొలగిపోలేదు. జిల్లా పర్యటనలు సక్సెస్ అయినంత మాత్రాన సరిపోదు. గ్రౌండ్ లెవెల్ లో ఓటు బ్యాంకును పెంచుకునే ప్రయత్నం చేయాల్సి ఉంటుంది. కానీ జగన్ ఆ పని చేయకుండా తాను జిల్లాల్లో పర్యటిస్తూ కేవలం క్యాడర్, లీడర్ కు దగ్గరవుతున్నారు తప్పించి గత ఎన్నికల సమయంలో దూరమయిన వర్గాలను దగ్గరకు చేసుకునే ప్రయత్నం మాత్రం చేయడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కేవలం పర్యటనలతోనే పార్టీకి హైప్ తెచ్చే ప్రయత్నం కొంత వరకూ సక్సెస్ అవుతుందేమో కాని, గెలిచేటంత లేదని మాత్రం వైసీపీ నేతలే చెబుతున్నారు.

**జగన్ జిల్లాల పర్యటనలు...**

జగన్ జిల్లాల పర్యటనలు కూడా అధికార పక్షానికి విమర్శలు చేయడానికి ఊతమిచ్చే విధంగానే మారుతున్నాయి. పరామర్శల పేరుతో జగన్ జైలు యాత్రలు చేస్తున్నారు తప్పించి ప్రజలకు ఉపయోగపడే పర్యటనలు చేయడం లేదని పార్టీ నేతలే అంటున్నారు. ఇప్పటి వరకూ కేసులు నమోదయి జైళ్లలో ఉన్న నేతలను, జిల్లాల్లో పార్టీ ముఖ్య నేతల పరామర్శలకే పరిమితమవుతున్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపై జగన్ క్షేత్రస్థాయిలో కార్యక్రమాలను పార్టీ నేతలకు, కార్యకర్తలకే వదిలేశారు. తాను మాత్రం ఇప్పటి వరకూ ప్రజా సమస్యలపై ఆందోళనకు మాత్రం దిగలేదన్నవిమర్శలు సొంత పార్టీ నేతల నుంచి వినిపిస్తున్నాయి. రైతుల సమస్యలపై గుంటూరు, పొదిలి, బంగారు పాళ్యం వెళ్లినప్పటికీ ఎక్కువ యాత్రలు నేతల పరామర్శకేనని అంటున్నారు.

**2019 ఎన్నికలకు ముందు...**

2019 ఎన్నికలకు ముందు జరిగిన విషయాలను ఈ సందర్భంగా నేతలు గుర్తు చేస్తున్నారు. గతంలో జగన్ వివిధ అంశాలపై నిరాహార దీక్షలతో పాటు ధర్నాలుకూడా చేశారని, కానీ ఇప్పుడు ఆందోళన విషయంలో మాత్రం పాలు పంచుకోకుండా నేతలకే అప్పజెప్పడంపై కొందరు నేతలు కూడా అభ్యంతరం తెలుపుతున్నారు. ఆ దీక్షలు.. ధర్నాలు జగన్ ను లీడర్ గా చేశాయి. కానీ ఇప్పుడు మాత్రం పరామర్శలకు, ఓదార్పు యాత్రలకు మాత్రమే పరిమితమవుతున్నారని, గత ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలపై అధికార పార్టీ దూకుడు పెంచుతుంటే జగన్ మాత్రం నిదానంగా వ్యవహరించడం మాత్రం క్యాడర్ ను కూడా ఒకింత అయోమయంలోకి నెడుతుంది. ఇప్పటికైనా జగన్ ప్రజా సమస్యలపై నేరుగా పోరాటం చేస్తే గెలుపునకు దగ్గరవుతామన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

# రేవంత్ ప్రభుత్వం బీజేపీపై నెపం నెట్టి తప్పించుకోవాలనుకుంటోంది

రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తాజాగా మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణలో సగ భాగం బీసీలు ఉన్నారని... వాళ్లకు రాజకీయంగా సగ భాగం దక్కాలనే సంకల్పంతో తాము దీక్ష చేపట్టామని చెప్పారు. కామారెడ్డి డిక్లరేషన్ లో చెప్పినట్టు బీసీలకు న్యాయం చేయాలని కొన్ని నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటపడుతున్నామని... కానీ ఎలాంటి ప్రయోజనం కనిపించడం లేదని అన్నారు.
స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేసిన కవిత... రేవంత్ ప్రభుత్వం బీజేపీపై నెపం నెట్టి తప్పించుకోవాలని చూస్తోందని దుయ్యబట్టారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ధర్నాచౌక్ వద్ద కవిత 72 గంటల నిరాహార దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దీక్షకు ముందు బీఆర్ అంబేద్కర్, పూలే, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు ఆమె నివాళి అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... బీసీ బిల్లుపై బీజేపీ లేవనెత్తిన అనుమానాలను సీఎం రేవంత్ నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు. ఇదే సమయంలో ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇవ్వాలని అన్నారు. ముస్లింలను మినహాయించి కేవలం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇవ్వాలని
డిమాండ్ చేశారు. కానీ బీజేపీ మీద నెపం నెట్టి రాష్ట్ర ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తోందని విమర్శించారు.
ముస్లింలను మినహాయించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని సీఎం చెబితే... అప్పుడు బీజేపీ ఎందుకు ఒప్పుకోదో తామూ చూస్తామని అన్నారు. ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో ప్రత్యేకంగా బిల్లు పెట్టాలని కోరారు. రేవంత్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ దిశగా కృషి చేయాలని సూచించారు. బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదానికి పంపి, తెలంగాణ ప్రభుత్వం చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు.

# కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ విజయవంతం

ఆంధ్రప్రదేశ్‌లో ఏళ్ల తరబడి రైతులను వేధిస్తున్న ఏనుగుల సమస్యకు పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాష్ట్రంలో తొలిసారిగా చేపట్టిన 'ఆపరేషన్ కుంకీ' విజయవంతమైందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం మండలం మొగిలి ప్రాంతంలో పంటలను ధ్వంసం చేస్తున్న అడవి ఏనుగుల గుంపును.. శిక్షణ పొందిన కుంకీ ఏనుగులు విజయవంతంగా అడవిలోకి తరిమికొట్టాయని వెల్లడించారు. ఈ ఆపరేషన్ సఫలం కావడంతో సరిహద్దు ప్రాంతాల రైతులకు భరోసా లభించినట్లయిందని పేర్కొన్నారు. "గత 15 రోజులుగా మొగిలి ప్రాంతంలోని మామిడి తోటలపై అడవి ఏనుగుల గుంపు దాడులు చేస్తూ తీవ్ర నష్టం కలిగిస్తోంది. ఈ సమాచారంతో అప్రమత్తమైన అటవీ శాఖ అధికారులు 'ఆపరేషన్ కుంకీ'కి శ్రీకారం చుట్టారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు ఈ ఆపరేషన్‌ను కొనసాగించారు. ఇందులో భాగంగా కర్ణాటక నుంచి ప్రత్యేకంగా తెప్పించిన కృష్ణ, జయంత్, వినాయక అనే మూడు కుంకీ ఏనుగులను రంగంలోకి దించారు. ఈ కుంకీలు అడవి ఏనుగుల గుంపును ధైర్యంగా ఎదుర్కొని, తిరిగి అటవీ ప్రాంతంలోకి వెళ్లేలా దారి మళ్లించాయని అధికారులు తెలిపారు. ముఖ్యంగా 'కృష్ణ' అనే కుంకీ చాలా చురుగ్గా వ్యవహరించి ఆపరేషన్ విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించిందని వారు పేర్కొన్నారు.
మొగిలి ప్రాంతంలో 15 రోజులుగా ఏనుగుల సంచారం ఉన్న సమాచారంతో అధికారులు ఈ ఆపరేషన్ చేపట్టారు. కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను తీసుకువచ్చిన అనంతరం రెండు నెలల శిక్షణ తర్వాత మొదటి ఆపరేషన్ విజయవంతంగా చేపట్టడం ఆనందాన్నిచ్చింది. ఏనుగుల సంచారంతో ఇబ్బందులు పడుతున్న సరిహద్దు
ప్రాంతాల రైతులు, ప్రజలకు ఈ ఆపరేషన్ భరోసా ఇస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏనుగుల గుంపు నుంచి పంటలను, ప్రజల ప్రాణాలు కాపాడే దిశగా ప్రణాళికాబద్ధంగా పని చేస్తుంది అనడానికి కుంకీలతో చేపట్టిన ఆపరేషన్ తొలి అడుగు. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న అటవీ అధికారులకు, మావటిలు, కావడిలకు అభినందనలు తెలియజేస్తున్నాను. అలాగే అడిగిన వెంటనే కుంకీ ఏనుగులు రాష్ట్రానికి ఇచ్చి సహకరించిన కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గారికి, ఆ రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే గారికి మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తదుపరి ఆపరేషన్ పుంగనూరు అటవీ ప్రాంతంలో చేపట్టేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు" అని పవన్ కల్యాణ్ వెల్లడించారు.

# విద్య ఒక్కటే సనాతన బానిసత్వాన్ని అంతం చేస్తుంది..

- మొదటి పేజీ తరువాయి

ప్రజలు వేరే ఏ ఆయుధాన్ని చేతిలోకి తీసుకోకుండా కేవలం విద్యను మాత్రమే గట్టిగా పట్టుకోవాలని కమల్ సూచించారు. "విద్య లేకుండా మనం గెలవలేం. ఎందుకంటే బహుసంఖ్యాక మూరు?లు (మూదర్గల్) మిమ్మల్ని ఓడించగలరు. అందుకే మనం విద్యను గట్టిగా పట్టుకోవాలి" అని ఆయన అన్నారు. విద్యా వ్యవస్థలు, సామాజిక సాధికారతపై ప్రభుత్వం పెట్టుబడి పెట్టాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

**నీట్‌పై కమల హాసన్ ఆగ్రహం**

2017 నుంచి అమల్లో ఉన్న 'నీట్' విధానాన్ని కమల హాసన్ తీవ్రంగా విమర్శించారు. ఇది ఆర్థికంగా వెనుకబడిన, అణగారిన వర్గాల విద్యార్థుల వైద్య విద్య కలలను నాశనం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "వచ్చే ఏడాది ఇలాంటి డాక్టర్లను మీరు చూడలేరు. 2017 తర్వాత ఈ పిల్లలు తమ ప్రయత్నాలను కొనసాగించలేకపోతున్నారు. అందుకే మేము నీట్‌ను వ్యతిరేకిస్తున్నాం. ఆ చట్టం ఇలాంటి పిల్లల చదువులను అడ్డుకుంది" అని ఆయన అన్నారు. కేవలం విద్య మాత్రమే ఆ చట్టాన్ని మార్చగల శక్తిని ఇస్తుందని ఆయన నొక్కి చెప్పారు.

**సినిమా.. సామాజిక సేవపై వ్యాఖ్యలు**

సినిమాలో మంచి నటనకు కిరీటం లభిస్తే, సామాజిక సేవకు ముళ్ల కిరీటం లభిస్తుందని కమల్ అన్నారు. ఆ ముళ్ల కిరీటాన్ని స్వీకరించడానికి బలమైన హృదయం కావాలని, ఎందుకంటే సామాజిక సేవను ఎవరూ మన కోసం చేయరని, మనమే చేయాలని ఆయన పేర్కొన్నారు.

**సీఎంతో కమలహాసన్ సంభాషణ**

తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌తో నిన్న జరిగిన తన సంభాషణను గుర్తు చేసుకుంటూ సామాజిక సేవ చేసే స్వచ్ఛంద సంస్థలు డబ్బు అడగడం లేదని, కేవలం పని చేయడానికి అనుమతి మాత్రమే కోరుతున్నాయని తాను ముఖ్యమంత్రితో చెప్పినట్టు కమల్ తెలిపారు. దీనిపై చర్యలు తీసుకుంటానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని చెప్పారు. ఈ గొప్ప కారణంలో భాగం కావడం తనకు గర్వకారణమని అన్నారు. నాయకత్వం అంటే ఒక స్థానంలో కూర్చుని పాలించడం కాదని, సమాజంలో కనిపించకుండా సేవ చేయడం అని కమల్ పేర్కొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై అప్పులు...

- మొదటి పేజీ తరువాయి

ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల పునర్వ్యవస్థీకరణ చేయాలని తెలంగాణ ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయని తెలిపారు. ప్రాజెక్టు స్పెషల్ పర్పస్ వెహికిల్‌కు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పోరేషన్ రుణాలు ఇచ్చాయని వెల్లడించారు. పీఎఫ్‌సీ, ఆర్ఈసీ లాంటి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు వివిధ మార్గాల్లో నిధులు సేకరిస్తాయని, వాటికయ్యే ఖర్చుల ఆధారంగా వడ్డీ రేట్లను నిర్ణయిస్తాయని పేర్కొన్నారు. ప్రాజెక్టు పూర్తయ్యే సమయాన్ని ఇప్పటికే 2024 డిసెంబరుకు ఆర్ఈసీ పొడిగించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయ్యాకే రుణాలపై వడ్డీ రేట్లను నిర్ణయిస్తామని స్పష్టం చేశారు.

## ఆదోని హైస్కూల్లో 'నో అడ్మిషన్' బోర్డు చూసి చాలా ఆనందించాను

- మొదటి పేజీ తరువాయి

బతిమాలుతున్నారని ప్రధానోపాధ్యాయుడు ఫయాజుద్దీన్ చెప్పడం ప్రభుత్వ విద్యకు దక్కిన గౌరవం" అని లోకేశ్ తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫయాజుద్దీన్‌తో పాటు, ఉపాధ్యాయులు, సిబ్బందికి మంత్రి లోకేశ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలోనూ ఇలాంటి బోర్డులు కనిపించాలని ఆయన ఆకాంక్షించారు. తల్లిదండ్రుల్లో ప్రభుత్వ విద్య పట్ల నమ్మకం కలిగించిన ఉపాధ్యాయులే 'ఏపీ మోడల్ ఎడ్యుకేషన్'ను తీర్చిదిద్దే నిజమైన రథసారథులు అని మంత్రి లోకేశ్ కొనియాడారు.

## ఇవేం మాటలు?... రాహుల్ గాంధీపై సుప్రీంకోర్టు ఆగ్రహం

- మొదటి పేజీ తరువాయి

ఉద్దేశం రాహుల్ గాంధీకి లేదని కోర్టులో వాదించారు. ఈ వాదనను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు, పరువు నష్టం కేసుపై స్టే ఇచ్చింది. అయితే, రాహుల్ గాంధీ వంటి బాధ్యతాయుత రాజకీయ నాయకులు ఇలాంటి వ్యాఖ్యలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని కోర్టు సూచించింది.

## రాష్ట్రపతితో ప్రధాని, హోంమంత్రి వరుస భేటీలు.. జమ్ము కశ్మీర్ కోసమా?

- మొదటి పేజీ తరువాయి

ప్రకటన వెలువడనప్పటికీ, పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.జమ్ము కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ కోసమే ఈ భేటీలు జరిగాయని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతోంది. ఆర్టికల్ 370 రద్దు చేసి ఆరేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఈ సమావేశాలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.బ్రిటన్, మాల్దీవుల పర్యటన తర్వాత రాష్ట్రపతిని ప్రధాని నరేంద్ర మోదీ కలవడం ఇదే మొదటిసారి. ఆ తర్వాత కొన్ని గంటలకు రాష్ట్రపతితో అమిత్ షా సమావేశమయ్యారు. హోంమంత్రి ఆ తర్వాత జమ్ము కశ్మీర్ నేతలను కలిశారు. జమ్ము కశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370ని కేంద్రం 2019 ఆగస్టు 5న రద్దు చేసింది.రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. అదే ఆగస్టు 5కు రెండు రోజుల ముందు కీలక భేటీలు జరగడం గమనార్హం. కచ్చితమైన గడువును నిర్దేశించనప్పటికీ, రాష్ట్ర హోదా పునరుద్ధరణకు పలుమార్లు ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు.

## ప్రతి భారతీయుడి ప్రశ్నలకు మోదీ ప్రభుత్వం సమాధానం అదే

- మొదటి పేజీ తరువాయి

చైనా మన భూభాగంలోకి చొరబడలేదంటూ క్లీన్ చిట్ ఇచ్చారని ఆరోపించారు. జవాబుదా రీతనం నుంచి తప్పించుకోవడానికి మోదీ ప్రభుత్వం ఎలాంటి పరిస్థితినైనా సృష్టించగలదని జైరామ్ రమేశ్ మండిపడ్డారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు చైనా బహిరంగ మద్దతు ప్రకటించినప్పటికీ మోదీ నుంచి ఎటువంటి స్పందన లేదని ఆరోపించారు. చైనా మన భూభాగాన్ని ఆక్రమించిందని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన కొన్ని గంటల తర్వాత జైరామ్ రమేశ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

## వైఎస్ షర్మిలపై పార్టీ అధిష్ఠానానికి ఎలాంటి ఫిర్యాదు చేయలేదు: కిల్లి కృపారాణి

### పీసీసీ చీఫ్ మార్పుపై అనుమానాలు వద్దన్న కృపారాణి

### షర్మిల వర్కింగ్ స్టైల్ ఆమెదని వ్యాఖ్య

### పీవోకేను భారత్ ఎందుకు స్వాధీనం చేసుకోలేకపోయిందని ప్రశ్న

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ మార్పు అంశం గురించి ఆ పార్టీ నేత, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పీసీపీ చీఫ్ మార్పుపై ఎలాంటి అనుమానాలు వద్దని ఆమె అన్నారు. ప్రస్తుత పీసీసీ చీఫ్ షర్మిలపై పార్టీ అధిష్ఠానానికి ఎలాంటి ఫిర్యాదు చేయలేదని చెప్పారు. అయినా షర్మిల వర్కింగ్ స్టైల్ షర్మిలదేనని అన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సహాయంతో కేంద్ర ప్రభుత్వం నడుస్తోందని... అయినా, రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంపై చంద్రబాబు ఒత్తిడి తీసుకురావడం లేదని విమర్శించారు. ఆపరేషన్ సిందూర్ ను అర్ధాంతరంగా ఎందుకు ఆపేశారని అడిగితే... కేంద్ర ప్రభుత్వం నుంచి సరైన సమాధానం లేదని ఎద్దేవా చేశారు. 2014 నుంచి కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని... పీవోకేను ఎందుకు స్వాధీనం చేసుకోలేకపోయిందని ప్రశ్నించారు. నెహ్రూ, ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీల గురించి మాట్లాడే అర్హత బీజేపీకి లేదని అన్నారు. రాజా హరిసింగ్ సమయంలోనే శ్రీనగర్ కు పాక్ దళాలు వచ్చాయని... అప్పుడు నెహ్రూ సహాయాన్ని హరిసింగ్ కోరారని చెప్పారు. ఐక్యరాజ్యసమితి ఆదేశం మేరకే ఎల్వోసీ ఏర్పాటయిందని తెలిపారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ కు మద్దతిస్తే... ఆయన సుంకాల పేరుతో భారత్ ను బాదేస్తున్నారని విమర్శించారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఒడిశా గవర్నర్ డాక్టర్ హరి బాబు కంభంపాటి



**తిరుమల, పెన్ పవర్ ఆగస్టు 04 :** తిరుమల శ్రీవారిని సోమవారం ఉదయం విఐపీ విరామ సమ యంలో ఒడిశా గవర్నర్ డాక్టర్ హరి బాబు కంభంపాటి దర్శించుకున్నారు. దర్శనా నంతరం రంగనాయక మండ పంలో అర్చకులు వేద ఆశీర్వచనం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఏఈఓ వెంకయ్య చౌదరి, టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి ఉన్నారు.

పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా







# అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి

### – జాయింట్ శుభం బన్సల్

**తిరుపతి, పెన్ పవర్ ఆగస్టు 4 :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్య వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జలకు పరిష్కారం చూపాలన్నారు. జాయింట్ కలెక్టర్ పాటు డిఆర్ఓ నరసింహులు, తదితర అధికారులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు. మొత్తం 302 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

## శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు





**తిరుమల పెన్ పవర్ ఆగస్టు 4 :** తిరుమల శ్రీవారి ఆలయంలో ఆగస్టు 5 నుంచి 7వ తేదీ వరకు పవిత్రోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. ఆగస్టు 4న అంకురార్పణతో ఈ ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్లగానీ తెలియక కొన్ని దోషాలు జరుగుతుంటాయి. వీటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. పవిత్రోత్సవాలు తిరుమలలో 15-16 శతాబ్దాల వరకు జరిగినట్టు ఆధారాలున్నాయి. 1962వ సంవత్సరం నుంచి దేవస్థానం ఈ ఉత్సవాలను పునరుద్ధరించింది. ఉత్సవాల్లో



భాగంగా మూడు రోజుల పాటు ఆలయంలోని సంపంగి ప్రాకారంలో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన ఆభరణాలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. ఆగస్టు 5న పవిత్రాల ప్రతిష్ట, ఆగస్టు 6న పవిత్ర సమర్పణ, ఆగస్టు 7న పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**ఆర్జితసేవలు రద్దు :** పవిత్రోత్సవాల్లో ఆగస్టు 4న అంకురార్పణ కారణంగా సహస్రదీపాలంకార సేవను టీటీడీ రద్దు చేసింది. అదేవిధంగా, ఆగస్టు 5న అష్టదళ పాద పద్మారాధన సేవ, ఆగస్టు 7న తిరుప్పావడ సేవ పాటు పాటు ఆగస్టు 5 నుండి 7వ తేదీ వరకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దయ్యాయి.

## పీఎం కిసాన్ పథకం రైతులకు మేలు : కూటమి నేతలు

**ధర్మవరం, పెన్ పవర్ ఆగస్టు 02 :** ధర్మవరం పట్టణంలోని మార్కెట్ యార్డులో నిర్వహించిన అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ మొదటి విడత నిధుల పంపిణీ కార్యక్రమం సజావుగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు స్థానికంగా ఘనంగా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకం ద్వారా లక్షలాది రైతులకు నేరుగా ఆర్థిక సహాయం అందుతోంది. ఈ నేపథ్యంలో జరిగిన కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ అరుణకుమారి, వైస్ చైర్మన్ అయ్యప్ప, లతో కలిసి మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న రైతు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి




తీసుకెళ్లడంలో భాగంగా కూటమి నేతలు ఈ కార్యక్రమానికి హాజరై, ప్రధానమంత్రి ప్రసంగాన్ని లైవ్‌లో వీక్షించారు. అనంతరం బీజేపీ – టిడిపి –జనసేన నేతలు రైతులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న మద్దతును వివరించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, రైతే దేశానికి మూలస్తంభం. అలాంటి అన్నదాతల కోసం నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం రైతుల భవిష్యత్తును భద్రపరిచే విధంగా ఉంది. రాష్ట్రంలో ఈ పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడం కోసం బీజేపీ – టిడిపి – జనసేన కూటమి కృషి చేస్తోంది అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి, మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, తహసిల్దార్ సురేష్, అగ్రికల్చర్ ఏవో ముస్తఫా, ఈ.ఓ.ఆర్.డి వెంకటేష్, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ అరుణకుమారి, వైస్ చైర్మన్ అయ్యప్ప, మార్కెట్ యార్డు డైరెక్టర్లు సాకే ఓబులేసు, రాఘవరెడ్డి, ఆజాద్, బోర్డు సభ్యులు, బిజెపి పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, జనసేన పట్టణ అధ్యక్షులు శ్యామ్ అడ్డగిరి శ్యామ్, నబీరసూల్, పోతుకుంట రాజు, తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి ఆలయాలకు చేరిన సౌభాగ్యం మెటీరియల్




**తిరుపతి పెన్ పవర్ ఆగస్టు 4 :** ఆగష్టు 08వ తేదీన వరలక్ష్మీ వ్రతం సందర్భంగా టీటీడీ, హిందూ ధర్మప్రచార పరిషత్ సంయుక్తంగా టీటీడీకి చెందిన 51 ఆలయాలలో సౌభాగ్యం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సౌభాగ్యవతులకు గాజులు, పసుపు, కుంకుమ, అక్షింతలు, పుస్తక ప్రసాదాలు సదరు 51 ఆలయాలకు చేరుకున్నాయి. వరలక్ష్మీ వ్రతం రోజున టీటీడీ ఆలయాలలో సౌభాగ్యం పేరుతో మహిళలకు గాజులు, పసుపు, కుంకుమ, అక్షింతలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలో టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న 51 ఆలయాలలో సౌభాగ్యవతులకు గాజులు, శ్రీ పద్మావతి అమ్మవారి కుంకుమ ప్యాకెట్లు, కంకణాలు, పసుపు దారాలు, శ్రీ పద్మావతీ అమ్మవారి లక్ష్మీ అష్టోత్తర శత నామావళి పుస్తక ప్రసాదాలను అందించనున్నారు. ఈ సందర్భంగా సుమంగళి ద్రవ్యాలను సౌభాగ్యవతులకు పంపిణీ చేసేందుకు ఓ అజ్ఞాత భక్తుడు విరాళంగా అందించిన 8 లక్షల గాజులు, 1.40 లక్షల కంకణాలు, 1.40 లక్షల పసుపు దారాలు, 1.40 లక్షల అమ్మవారి కుంకుమ ప్యాకెట్లు, అమ్మవారి లక్ష్మీ అష్టోత్తర శత నామావళి పుస్తక ప్రసాదాలను సదరు ఆలయాలకు చేరుకున్నాయి. సదరు ఆలయాల్లో వరలక్ష్మీ వ్రతం సందర్భంగా తిరుపతి నుండి పంపిన సౌభాగ్యం మెటీరియల్ ను సౌభాగ్యవతులకు అందించేందుకు ఆయా ఆలయాల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.



## ప్రకృతి వ్యవసాయం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం : కలెక్టర్ రాజకుమారి గణియా





**నంద్యాల పెన్ పవర్ ఆగస్టు, 04 :** ప్రకృతి సేద్యం ద్వారా పండించే పంటల తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరు ఆర్డీఓ కార్యాలయ ఆవరణంలో ఘన జీవామృతం ద్వారా ఉత్పత్తి చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....ఎటువంటి రసాయనాలను, పురుగుమందులు ఉపయోగించకుండా భూమిని, నీటిని సంరక్షిస్తూ, పర్యావరణానికి హాని చేయని ప్రకృతి వ్యవసాయం ద్వారా పంట ఉత్పత్తులను పండించడం ద్వారా ఆరోగ్యం, పర్యావరణ వ్యవస్థ మెరుగు పడుతుందన్నారు. వీటి పెంపకం ద్వారా ఎరువులు, పురుగుమందులపై పెట్టే ఖర్చు తగ్గుతుందన్నారు. అంతేకాకుండా నేల ఆరోగ్యం మెరుగుపడి, అధిక దిగుబడి వస్తుందన్నారు. వీటి పెంపకానికి నీటి వినియోగం తక్కువగా ఉపయోగించడం ద్వారా నీటి వనరులు సంరక్షించబడతాయన్నారు. ఈ రసాయనాలు లేని పంటలు, మెరుగైన ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుందన్నారు. అదే విధంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాను ప్లాస్టిక్ రహితంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. అందుకు కూరగాయలు విక్రయించే విక్రయ దారులు ప్లాస్టిక్ కవర్లను వినియోగించకుండా ఇతర ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ నివారించడానికి తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలన్నారు. అంతేకాకుండా ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నెలరోజులపాటు సమయం ఇచ్చిందన్నారు. గడువు ముగిసిన తర్వాత కూడా ప్లాస్టిక్ ను వినియోగిస్తే జరిమానా విధించే అవకాశం ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం ద్వారా ఉత్పత్తి చేసిన కూరగాయలు, ఘన జీవామృతాన్ని జిల్లా కలెక్టర్ స్వయంగా రూ.200/- చెల్లించి కొనుగోలు చేశారు. జిల్లా కలెక్టర్ వెంట ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి, ఆత్మకూరు తహశీల్దార్ రత్న రాధిక తదితరులు ఉన్నారు.

## విశ్వవిద్యాలయ ప్రగతి మనకు ప్రధానం

### – వైవియు విసి ఆచార్య అల్లం శ్రీనివాసరావు



**కడప పెన్ పవర్ ఆగస్టు 4 :** రాబోయే తరాలకు ఉజ్వల భవిష్యత్తును ఇచ్చి దేశ ప్రగతికి దోహదపడనున్న విశ్వవిద్యాలయ ప్రగతి మనకు ప్రధాన అజెండా అని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం ఆయన వివిధ విభాగాల డీన్లు, అన్ని విభాగాల అధిపతులతో ఆయన తన చాంబర్లో బేటి అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'పీఎం ప్రొఫెసర్షిప్' ఎంపికైన స్పోక్ ఇన్స్టిట్యూషన్స్ యోగి వేమన విశ్వవిద్యాలయం కూడా ఒకటని తెలిపారు. ఇక్కడి నుంచి ఒక ప్రొఫెసర్ ఎంపిక అవుతారని వారి పరిశోధనకు రూ 30 లక్షల నిధులు ఇస్తారని వివరించారు. ఒక కమిటీ ద్వారా ప్రొఫెసర్ ని ఎంపిక చేస్తామన్నారు. విశ్వవిద్యాలయంపై, అధికారుల మీద అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను కోరుతామన్నారు. విశ్వవిద్యాలయంలో వ్యక్తిగత ప్రయోజనాలు ఉండకూడదని సంస్థ ప్రయోజనాలే ముఖ్యంగా భావించాలన్నారు. పలు విషయాలపై చర్చించారు. ఈ సమావేశంలో వైవియు పిజి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి.శ్రీనివాస్, ప్రొద్దుటూరు వైయస్సార్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జయరామిరెడ్డి వివిధ విభాగాల డీన్లు, హెచ్వోడీలు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరులో గంజాయి స్వాధీనం

## అసిస్టెంట్ కమిషనర్ వి.చంద్రశేఖర్ రెడ్డి



ప్రొద్దుటూరు పెన్ పవర్ ఆగస్టు 4 ప్రొద్దుటూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఈ దినం అసిస్టెంట్ కమిషనర్ వి.చంద్ర శేఖర్ రెడ్డికి రాబడిన సమాచారం ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ నీలకంటేశ్వర రెడ్డి మరియు ప్రొద్దుటూరు ఇన్స్పెక్టర్ సురేంద్రారెడ్డి సంయుక్తంగా దాడులు నిర్వహించి గంజాయి అమ్ముచున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడమైనది . అలాగే వారి నుండి 1800 గ్రాముల ఎండు గంజాయిని , మూడు ద్విచక్ర వాహనములు మరియు రెండు చరవాణి లను స్వాధీనం చేసుకోవడం అయినది. తదుపరి సదరు ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి, రిమాండ్కు పంపడమైనది. ఈ దాడులలో హెడ్ కానిస్టేబుల్ శంకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి కానిస్టేబుల్ శంకరయ్య మరియు రుసెంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేనేత దినోత్సవానికి ఏర్పాట్లను పరిశీలించిన హరీష్ బాబు



**ధర్మవరం, పెన్ పవర్ ఆగస్టు 4 :** ఆగస్టు 7వ తేదీన జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ధర్మవరం పట్టణంలోని కదిరి గేటు వద్ద ఘనంగా నిర్వహించనున్న చేనేత దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పర్యటనను దృష్టిలో ఉంచుకుని, కార్యక్రమ స్థలంలోని ముందస్తు ఏర్పాట్లను హ్యాండ్లూమ్ అసిస్టెంట్ డైరెక్టర్ రామకృష్ణ తో పాటు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఆగమనానికి అనుగుణంగా భద్రతా చర్యలు, వేదిక ఏర్పాట్లు, అతిథుల సమాహార నిర్వహణ వంటి అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. స్థానిక బీజేపీ నేతలు, హ్యాండ్లూమ్ శాఖ అధికారులు కలిసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు చురుకుగా సన్నాహాలు చేస్తున్నారు. చేనేత వృత్తి ప్రజల జీవనాధారంగా నిలుస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో, వారి పట్ల సంఘీభావం వ్యక్తం చేసేందుకు మరియు ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై అవగాహన కల్పించేందుకు ఈ చేనేత దినోత్సవం ఒక ముఖ్యమైన వేదికగా నిలువనున్నదన్న హరీష్ బాబు. ఈ కార్యక్రమంలో ఏ.డి రామకృష్ణ, చేనేత అభివృద్ధి నాయకులు శినా నాయక్, సుబ్బానాయుడు, సి.డి.ఈ శివ గోవర్ధన్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేష్, పట్టణ అధ్యక్షులు చంద్ర, ఆకులేటి వీరనారప్ప, పోతుకుంట రాజు, జూటూర్ వెంకటేష్, సోమ్లా నాయక్, నారప్ప, రవి, కొండమీద రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## వైవియూ ఎంబీఏ విభాగంలో గెస్ట్ ఫ్యాకల్టీల నియామకానికి ఇంటర్వ్యూలు



**కడప పెన్ పవర్ ఆగస్టు 4 :** యోగి వేమన యూనివర్సిటీ పీజీ కళాశాలలోని ఎంబీఏ విభాగానికి గెస్ట్ ఫ్యాకల్టీల నియామకం కోసం ఈ నెల 5వ తేదీ ఉదయం 11.00 గంటలకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి.శ్రీనివాస్ తెలిపారు. ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్ అ లైడ్ బ్రాంచెస్), ఎంసీఏ, ఎమ్మెస్సీ (కంప్యూటర్ సైన్స్) అర్హతలు కలిగి ఉండాలన్నారు. ఎంబీఏ విద్యార్థులకు కంప్యూటర్ సైన్స్ పేపర్ల ను అలానే అనుబంధ అంశాలైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్ చైన్ టెక్నాలజీ, ప్రోగ్రామింగ్ ఇన్ ఆర్, మిషన్ లెర్నింగ్, ఐ ఓ టి, సైబర్ సెక్యూరిటీ, డేటా వేరు హౌసింగ్ అండ్ మైనింగ్, బిజినెస్ అనలిటిక్స్, టాబ్ల్యూ, పవర్ బి ఐ, డిబిఎంఎస్, డేటా విజువలైజేషన్ లలో బోధించేవారు కావాలన్నారు. అర్హత ప్రమాణాలు ఉన్న ఆసక్తిగల అభ్యర్థులు బయో-డేటా అలానే సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లు, రెండు సెట్ల జిరాక్స్ పత్రాలతో నేరుగా ప్రిన్సిపల్ కార్యాలయంలో జరిగే వాక్ ఇన్ ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు. రెండు పోస్టులు ఖాళీ ఉన్నాయన్నారు. వివరాలకు yvu.edu.in వెబ్సైట్ ను సందర్శించాలని ప్రిన్సిపల్ సూచించారు.

## "లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులపై రివ్యూ మీటింగ్"



**కడప పెన్ పవర్ ఆగస్టు 4 :** ఆరవ అదనపు జిల్లా న్యాయమూర్తి మరియు ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి ఇన్చార్జి చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి యెన్.శాంతి, వారి సూచనల మేరకు గౌరవ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు కడప కోర్టు కాంపౌండ్ లో గల న్యాయ సేవా సదన్ నందు "లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు పై రివ్యూ మీటింగ్" నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ "లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు, చట్టపరమైన సలహాలు, జైలు విజిట్లు, కేసుల వివరాలు మరియు పరిష్కారము మొదలగు అంశాలను వివరించారు, ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్.హరిబాబు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లు శ్రీమతి ఎమ్ శాంత, శ్రీమతి ఎన్.చంద్రకాంతమ్మ, ఎం.వినయ్ కుమార్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్లు పి.మనోహర్, శ్రీమతి ఎం సౌజన్య, ఎన్. నీలకంఠేశ్వర రెడ్డి, షేక్ అక్బర్ అలీ, ఏఎస్.రవితేజ పాల్గొన్నారు.

# టిటిడికి ఎలక్ట్రిక్ స్కూటర్ విరాళం





**తిరుమల పెన్ పవర్ ఆగస్టు 4 :** విజయవాడకు చెందిన క్వాంటం ఎనర్జీ లిమిటెడ్ ఎండిలు శ్రీనివాస్ మరియు చక్రవర్తి సోమవారం రూ.1.05 లక్షల విలువైన ఒక బిజినెస్ ఎక్స్ పీ ఎలక్ట్రిక్ స్కూటర్ టిటిడికి విరాళంగా అందించారు. ఈ మేరకు శ్రీవారి ఆలయం ఎదుట స్కూటర్ పూజలు నిర్వహించి టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరికి స్కూటర్ తాళాలు అందించారు. ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### సత్యకుమార్ యాదవ్ దూరదృష్టితో

# ఆరోగ్య రంగం దూసుకెళ్తోంది

## అధునాతన వైద్య సదుపాయాలతో ప్రజలకు ఉచిత సేవలు : హరీష్ బాబు



**ధర్మవరం, పెన్ పవర్ ఆగస్టు 04 :** ధర్మవరం పోతుకుంట రోడ్ వద్ద గల ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్లో అత్యాధునిక వైద్య సదుపాయాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నేతృత్వంలో గత సంవత్సరం 5 పడకలతో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించామని, రోగుల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా ఒక్క సంవత్సరంలోనే మరో 5 పడకల మిషన్లను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేసి సేవలు ప్రారంభించామని తెలిపారు. ఈరోజు హరీష్ బాబు ఆసుపత్రికి ప్రత్యేకంగా పర్యటించి నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ యంత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంతకుముందు ప్రైవేట్ ఆసుపత్రులకు లేదా దూర ప్రాంతాలకు వెళ్లి వేల రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చేది. ఇప్పుడు ప్రభుత్వ ఆసుపత్రిలోనే నాణ్యమైన డయాలసిస్ సేవలు పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉన్నాయి, అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని ప్రాధాన్యంగా తీసుకొని పట్టణాలతో పాటు పల్లెల్లో కూడా అత్యవసర వైద్య సదుపాయాలను విస్తరించే దిశగా పలు చర్యలు తీసుకుంటున్నదని హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ కేంద్రం ద్వారా అనేకమంది పేద, మధ్యతరగతి, కిడ్నీ రోగులకు పెద్ద ఊరట లభిస్తోందన్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునికీకరిస్తూ, సాధారణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు మరియు మంత్రి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల ప్రచారంలో

# వైయస్ఆర్సీపీకి జనం బ్రహ్మరథం





**ఒంటిమిట్ట పెన్ పవర్ ఆగస్టు 4 :** ఒంటిమిట్ట మండలం చింతరాజు పల్లిలో వైయస్ఆర్సీపీ అభ్యర్థి సుబ్బారెడ్డికి మద్దతుగా ఇంటింటికీ వైయస్ఆర్సీపీ నేతలు ప్రచారం. ఈ ప్రచారంలో పాల్గొన్న మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, కడప నగర మేయర్ కె.సురేష్ బాబు, రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే దాసరి సుధా, మాజీ ఎమ్మెల్యే రఘురాం రెడ్డి, రెడ్డెం వెంకటసుబ్బారెడ్డి తదితరులు.

# ఐఐటీ సందర్శించిన గవర్నర్ డా. హరి బాబు



**తిరుపతి, ఏర్పేడు పెన్ పవర్ఆగస్టు 4 :** ఒడిశా గవర్నర్ డాక్టర్ హరి బాబు కంభంపాటి ఐఐటీ తిరుపతిని సందర్శించి ఇన్స్టిట్యూట్ అధికారులతో, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ, డీన్లు మరియు హెచ్ఓడీలతో సంభాషించారు. డైరెక్టర్ ప్రొఫెసర్ కెఎన్ సత్యనారాయణ గౌరవ గవర్నర్ను కలిసి గత దశాబ్ద కాలంగా ఇన్స్టిట్యూట్ అభివృద్ధిపై పౌనెంట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. గవర్నర్ మాట్లాడుతూ.. పార్లమెంటు సభ్యుడిగా మరియు బిజెపి అధ్యక్షుడిగా తన పదవీకాలంలో, ఆంధ్రప్రదేశ్ విభజన/పునర్వ్యవస్థీకరణ చట్టంలో భాగంగా జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఇన్స్టిట్యూట్లను మంజూరు చేశారని అన్నారు. నేడు అన్ని సంస్థలు వెలుగులోకి వచ్చి బాగా రాణించడం చూసి ఆయన సంతోషంగా ఉన్నారు. NEP 2020 అమలు, POSCH కేసులను సకాలంలో పరిష్కరించడం, పరిశ్రమలతో భాగస్వామ్యంతో మరిన్ని నైపుణ్య అభివృద్ధి కోర్సులను అందించడం, సంస్థ గుర్తించిన ప్రాంతంలో ప్రతి అధ్యాపకుడు సంవత్సరానికి ఒక మొక్కను నాటేలా ప్రోత్సహించడం, మొక్కల కార్బన్ డేటింగ్ మొదలైన వివిధ అంశాలపై ఆయన సంస్థకు సూచించారు. ఒడిశాలోని అనేక విశ్వవిద్యాలయాలకు సందర్శకుడిగా మరియు ఛాన్సలర్గా, గౌరవనీయ గవర్నర్ దేశవ్యాప్తంగా ఉన్నత విద్యలో పరిణామాలను తెలుసుకోవడానికి ఒడిశా మరియు ఇతర రాష్ట్రాలలోని అన్ని సంస్థలను సందర్శిస్తున్నారు. తరువాత, ఆయన IIT క్యాంపస్లో DST స్థాపించిన టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్ ఆన్ ప్రెసిషన్ టెక్నాలజీని సందర్శించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ IIT తిరుపతి, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ IIT తిరుపతి గౌరవనీయ గవర్నర్తో పాటు ఉన్నారు.

## వైవీయూ డిప్లమో కోర్సుల ప్రవేశాల గడువు పొడిగింపు

**కడప పెన్ పవర్ ఆగస్టు 4 :** యోగివేమన విశ్వవిద్యాలయంలో పోస్టు గ్రాడ్యుయేషన్ డిప్లమో కోర్సులలో ప్రవేశానికి ఈనెల 11వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రవేశాల పంచాలకులు డా.టి. లక్ష్మీప్రసాద్ తెలిపారు. జర్మలిజం శాఖ ఆధ్వర్యంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లొమా ఇన్ పబ్లిక్ రిలేషన్ (పీజీడిపీఆర్) , పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లమా ఇన్ తెలుగు జర్నలిజం (పీజీడీటీజే), ఫైన్ ఆర్ట్స్ శాఖ ఆధ్వర్యంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లమా ఇన్ థియేటర్ ఆర్ట్స్ కోర్సులకు ప్రవేశాల కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కోర్సులలో ప్రవేశానికి ఏదేని డిగ్రీ ఉత్తర్ణీత సాధించినవారు అర్హులన్నారు. కౌన్సిలింగ్'కు అభ్యర్థులు అన్ని రకాల అర్హత పత్రాలతో నేరుగా విశ్వవిద్యాలయంలో హాజరు కావాలని సూచించారు. సాయంకాల తరగతులు కావడం వల్ల ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, ఇతర వృత్తుల్లో ఉన్నవారు, పిజిస్థాయి కోర్సులు చదువుతున్న వారు కూడా ఇందులో ప్రవేశం పొందవచ్చన్నారు. వివరాలకు యోగి వేమన విశ్వవిద్యాలయం వెబ్సైట్ www yvu.edu.inను సందర్శించాలని సూచించారు. ఆసక్తి కలవారు నేరుగా వైవీయూలోని ప్రవేశాల సంచాలకుల కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా విద్యార్థులను ఉత్తమ పౌరులుగా...

### కోఆర్డినేటర్ జి. గౌరీ శంకర్రావు





**తిరుపతి పెన్ పవర్ ఆగస్టు 4 :** జిల్లా ముఖ్య కమిషనర్, జిల్లా విద్యాశాఖాధికారి కె వి ఎం కుమార్ ఆదేశాల మేరకు తిరుచానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో కెపాసిటీ బిల్డింగ్ వర్క్ షాప్ విధి విధానాలపై ఒక్క రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా 37 మంది స్కౌట్ మాస్టర్లు, 23 మంది గైడ్ కెప్టెన్లు, హాజరయ్యారు. ఈ శిక్షణా కార్యక్రమంలో హిస్టరీ ఆఫ్ స్కౌటింగ్, అడ్వాన్స్మెంట్ స్కీమ్స్, పేట్రియాటిజం లీడర్షిప్ క్వాలిటీస్, యూనిట్ నిర్వహణ, రికార్డ్స్, రిజిస్టర్స్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి. గౌరీ శంకర్రావు హాజరై స్కౌట్ అండ్ గైడ్స్ సంస్థను ముందుకు తీసుకెళ్లడానికి సమగ్ర శిక్ష ద్వారా పూర్తి సహాయ సహకారాలు, నిధులు సమకూర్చడానికి ఎల్లప్పుడూ తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఇటీవల బేసిక్ స్కౌట్ మాస్టర్, గైడ్ కెప్టెన్ శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. శిక్షణా కార్యక్రమంలో జిల్లా ట్రైనింగ్ కమిషనర్ జి. వెంకటేశ్వర్లు, జిల్లా ఇంచార్జి కార్యదర్శి జి. విజయకుమార్, ఎం. జయరామ, స్కౌట్స్ మాస్టర్లు పి. మునిరత్నం, ఇ.వెంకటేశులు, సహాయ రాష్ట్ర కార్యనిర్వాహక కమీషనర్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మొగుళ్లూరు పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ హారేరామ్





**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 04 :** మండలం పరిధిలోని మొగుళ్లూరు గ్రామంలో ఉన్న మండల ప్రాథమిక పాఠశాలను ఎం.ఈ.ఓ హరి రామ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యాబోధన జరుగుతున్న తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని విద్యార్థుల యొక్క హాజర పట్టిలను, స్టాకు రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని పెడుతున్నారో లేదో పరిశీలించి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనాన్ని స్వీకరించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని ప్రతిరోజు నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని భోజనం తయారు చేసే కాంట్రాక్టర్లకు తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తో పాటు పాఠశాల అధ్యాపకులు, కుకింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీటిసి ఎన్నికలు సందర్భంగా పులివెందుల విస్తృత ప్రచారం







**పులివెందుల పెన్ పవర్ ఆగస్టు 4 :** కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంలోని అచ్చువెల్లి పంచాయతీ, కానేపల్లి గ్రామంలో కూటమి తరఫున జెడ్పీటిసి అభ్యర్థిగా మారెడ్డి లతా గారి ఎన్నికల ప్రచార కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు మరియు కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, పులివెందుల నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవి గారు, వేంపల్లి మండల ఇంచార్జ్ రఘునాథ రెడ్డి గారు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అజ్జుగుట్ట రవి తేజ్ రెడ్డి గారు తదితరులు అభ్యర్థితో కలిసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ప్రజలకు అభ్యర్థి మారెడ్డి లతా గారిని పరిచయం చేస్తూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కూటమి పాలనలోనే సాధ్యమవుతుందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం ముందుండిందని స్పష్టం చేశారు. వ్యవసాయం, ఉపాధి, వృద్ధుల సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాల్లో కూటమి ప్రభుత్వ పని తీరును ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. అభ్యర్థిగా మారెడ్డి లతా గారు విజయం సాధిస్తే, ప్రజల సమస్యలపై మరింత శ్రద్ధ తీసుకుని పని చేస్తారని తెలిపారు. ఓటు హక్కు ఓ ఆయుధంలా వినియోగించి అభివృద్ధికి ఓటేయాలని ప్రజలను ఉద్దేశించి పిలుపునిచ్చారు.

# రెవెన్యూ, సర్వే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించండి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల పెన్ పవర్ ఆగస్టు, 04 :** ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఎక్కువ శాతం రెవెన్యూ, సర్వే అర్జీలే వస్తాయని వాటిని పగడ్బందీగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఆత్మకూరు డివిజన్ కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారా ప్రజల అర్జీలను జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇచ్చే అర్జీలను తప్పనిసరిగా నాణ్యతతో పరిష్కరిస్తారన్న నమ్మకం అర్జీదారులకు కల్పించేలా వాటి పరిష్కరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కేస్ బై కేస్ అర్జీలను నివృత్తి చేసేలా దృష్టి సారించాలన్నారు. రీఓపెన్ కేసులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ఫిర్యాదులకు సంబంధించి ఎక్కువ శాతం బేతంచెర్ల, పాణ్యం, నంద్యాల (రూరల్), రుద్రవరం, బనగానపల్లి, కొత్తపల్లి, జూపాడు బంగ్లా మండలాల్లో ఎక్కువ శాతం ఉన్నాయని వాటిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన ఎప్పటికప్పుడు పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నీడ్ బేస్డ్ పై ప్రత్యేక దృష్టి సారిస్తుందని అందులో చాగలమర్రి, ఆత్మకూరు, ప్యాపిలి, గడివేముల, కోవెలకుంట్ల, ఆళ్లగడ్డ, డోన్ మండలాల్లో తక్కువ శాతం పురోగతి సాధించారని అందుకు ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక దృష్టి సారించి



మంగళవారం నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా డిస్క్రిపెన్సీ సర్వే ని కూడా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో పెండింగ్ ఉన్న మార్గదర్శి కుటుంబాలను కూడా త్వరితగతిన నమోదు చేసేలా చూడాలన్నారు. అదే విధంగా వాట్సాప్ గవర్నర్స్, మనమిత్ర పై ప్రజలకు అవగాహన కల్పించేలా గ్రామ, మండల, నియోజకవర్గాల్లో అవగాహన కల్పించేలా ర్యాలీ నిర్వహించేలా చూడాలన్నారు. అనంతరం ప్రజల నుంచి కలెక్టర్, ఆర్డిఓ దరఖాస్తులను స్వీకరించారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని దరఖాస్తులు :**

1) ఆత్మకూరు మండల, పాములపాడు గ్రామానికి చెందిన బి.బాల స్వామి తనకున్న రెండు ఎకరాల ఎనభై సెంట్ల భూమిని శ్రీశైలం కుడి మెయిన్ కెనాల్ కోసమని ప్రభుత్వ భూమిగా ఆన్లైన్ లో నమోదు చేశారని తెలిపారు. సదరు భూమి పరిశీలించి పట్టా భూమిగా మార్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు అర్జీ సమర్పించారు.

2) బండి ఆత్మకూరు మండలం బోధనం గ్రామానికి చెందిన జి.పెద్దన్న తనకున్న భూమి ఆర్ఓఆర్ క్రింద నోటీసులు ఇవ్వడం జరిగిందని, స్పీకింగ్ ఆర్డర్స్ ఇవ్వకుండనే తన పేరును ఆన్లైన్ నుండి తొలగించారని కలెక్టర్ కు దరఖాస్తు అందజేశారు.

3) కొత్తపల్లి మండలం, పెద్ద గుమ్మడాపురం గ్రామానికి చెందిన 39 ఎస్సీ కుటుంబాలు వారికి చెందిన భూములు వివిధ కారణాల వల్ల ఆన్లైన్ లో డిస్ప్యూట్ అని నమోదు చేయడం జరిగిందని, ఈ కారణం వల్ల ప్రభుత్వం విడుదల చేసే ఆర్థిక లబ్ది అందడం లేదని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి, ఆత్మకూరు తహశీల్దార్ రత్న రాధిక, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణ ద్వారా చిన్నారులకు పరిపూర్ణ ఆరోగ్యం



**నంద్యాల పెన్ పవర్ ఆగస్టు, 04 :** నులిపురుగుల నివారణ కోసం చిన్నారులకు ఇచ్చే ఒక్క అల్బెండజోల్ మాత్ర వారికి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు తోడ్పడుతుందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా వైద్య, అనుబంధ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆత్మకూరు డివిజన్ కేంద్రంలోని నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా నులిపురుగుల నివారణకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 12వ తేదీన జాతీయ నులిపురుగుల దినోత్సవం నిర్వహించడం జరుగతుందన్నారు.

ఇందులో భాగంగా ఈ మాత్రలను అన్ని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు (ప్రభుత్వ మరియు ప్రైవేటు), జూనియర్ కళాశాలు, ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్న చిన్నారులు, విద్యార్థులకు నులి పురుగు నివారణ మాత్రలు (అల్బెండజోల్) అందజేయాలన్నారు. 1సం. నుండి 2సం.లు ఉన్న చిన్నారులకు భోజనం తరువాత అల్బెండజోల్ సగం మాత్ర, 3సం.ల నుండి 19సం.ల విద్యార్థులకు అల్బెండజోల్ ఒక మాత్ర భోజనం అనంతరం అందజేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత వైద్య అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ నులి పురుగుల వల్ల ఆహారం జీర్ణం కాకపోవడం, రక్తహీనత తదితర అనారోగ్య రుగ్మతలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ మాత్రలను తీసుకోవడం వల్ల రక్తహీనతను నిర్మూలించడంతో పాటు పోషకాహార ద్వారా వ్యాధినిరోధక శక్తిని మెరుగుపడుతుందని జిల్లా కలెక్టర్ కు తెలిపారు. ముఖ్యంగా ఈ నులిపురుగులు అపరిశుభ్రమైన ఆహారం, కలుషితమైన నీరు తీసుకోవడం వల్ల నులి పురుగులు ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు. ఒకవేళ ఆగస్టు 12వ తేది పొరపాటున సదరు మాత్రలు తీసుకొని వారికి మరల ఆగస్టు 20వ తేదిన మాప్-అప్ కార్యక్రమం ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. జ్వరం ఉన్నపుడు ఈ మాత్రలను తీసుకోకూడదన్నారు. మండల కేంద్రాలకు పంపిణీ చేసిన అల్బెండజోల్ మాత్రలను ఎంపిడిఓల ఆధ్వర్యంలో అన్ని పాఠశాలకు, పిహెచ్సి కేంద్రాలకు అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి, ఆత్మకూరు తహశీల్దార్ రత్న రాధిక, మండల స్థాయి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాజం అనే ధర్మ సౌధం పటిష్ట....

## సేకరణ. ఆముక్త మాల్యద...


## డాక్టర్ సునీత

**కడప పెన్ పవర్ ఆగస్టు 4 :** పూర్వం ఇద్దరు రాజులు యుద్ధానికి దిగారు. ఓడిన రాజు తన రాజ్యాన్ని వీడి, అడవుల్లోకి పారిపోయాడు. అక్కడే ఆధ్యాత్మిక చింతనతో కాలం గడుపుతున్నాడు. గెలిచిన రాజు ఆ ఉత్సాహంతో యజ్ఞం తలపెట్టాడు. అనుకోకుండా, అక్కడ యాగధేనువు మరణించింది. అది అశుభ సూచన. యజ్ఞాన్ని ఎలా పూర్తిచేయాలో తెలియక ఆ రాజు తికమక పడ్డాడు. నగర పురోహితుల్ని సంప్రతిస్తే-ఆ ధర్మసూక్ష్మం తెలిసినవాడు ఓడిపోయిన రాజేనని తేలింది. ధర్మసంకటం నుంచి గట్టెక్కించగలవాడు ఆయనేనని నిశ్చయమైంది. గెలిచిన రాజు ఏమాత్రం సందేహించకుండా ఓడిన రాజు వద్దకు వెళ్లి, యజ్ఞాన్ని పరిపూర్తి చేయాలని అర్థించాడు. ఆయనా ఏ శషభిషలకూ తావు లేకుండా ధర్మనిర్ణయం కోసం ముందుకొచ్చాడు. శత్రువుకు సహకరించాడు. ఆ ఇద్దరు రాజులూ ఆర్షధర్మ నిర్వహణ విషయంలో అహంకారాల్ని త్యజించారు. వారి కథే- శ్రీకృష్ణదేవరాయల 'ఆముక్తమాల్యద'లోని 'ఖాండిక్య కేశిధ్వజోపాఖ్యానం' సారాంశం. సమాజం అనే ధర్మసౌధం పటిష్ఠంగా నిలిచేందుకు భారతీయ ప్రాచీన సాహిత్యం ఎంతగా తోడ్పడిందో, ఈ ఉదాహరణ చూస్తే ఇట్టే అర్థమవుతుంది. ఈ కథలో ఓడిన రాజు ఖాండిక్యుడుబీ గెలిచినవాడు కేశిధ్వజుడు. కథ చివర గొప్ప మలుపు ఒకటుంది. తన యజ్ఞ సంపూర్తికి సహకరించిన ఖాండిక్యుడికి గురుదక్షిణగా ఏది కావాలన్నా ఇస్తానని కేశిధ్వజుడు ప్రకటిస్తాడు. అది సంప్రదాయం. ఓడిన రాజుకు ఓర్మి ఎంత ప్రధానమో- గెలిచిన రాజుకు సంయమనం, ధర్మ సంప్రదాయ పరిరక్షణ అంతే అవసరం. ఈ అవకాశాన్ని చేజిక్కించుకున్న ఖాండిక్యుడు తాను కోల్పోయిన రాజ్యం తిరిగి గురుదక్షిణగా కావాలన్నా ఇచ్చేయడానికి కేశిధ్వజుడు సిద్ధపడతాడు. ఇక్కడే ఓ చిత్రం చోటుచేసుకుంటుంది. రాజ్యసంపద అయాచితంగా వచ్చిపడుతున్నా ఖాండిక్యుడు కాదంటాడు! తనకు బ్రహ్మజ్ఞానాన్ని బోధించాలని, అదే కేశిధ్వజుడి నుంచి తాను కోరుకునే గురుదక్షిణ అని ప్రకటిస్తాడు. ఖాండిక్యుడి నిర్ణయం కేశిధ్వజుణ్ని విస్మయానికి గురిచేస్తుంది. ఆయన ఆలోచన ఏమిటో తెలుసుకోవాలని అనిపిస్తుంది. అప్పుడు ఖాండిక్యుడు అంటాడు- 'రాజ్యభోగాలు కేవలం భౌతిక సంపదలు. వాటిని కష్టంతో, శారీరక శ్రమతో సాధించుకోవాలి. అంతేగాని, అవి అయాచితంగా లభించాలని కోరుకోకూడదు. కష్టపడి సాధిస్తేనే, వాటి విలువ తెలుస్తుంది. నా కంటే బలవంతుడి చేతిలో ఓడిపోయాను. అందులో సిగ్గు పడాల్సింది ఏముంటుంది? తిరిగి పుంజుకొని ధర్మమార్గంలో, క్షాత్రంతో నా రాజ్యాన్ని నేను తిరిగి చేజిక్కించుకోవాలి. అది ఒప్పుతుంది గాని, దొడ్డిదారిన పొందితే పాపమవుతుంది' అని బదులిస్తాడు ఖాండిక్యుడు! ఇలాంటి కథల్ని పిల్లలకు పాఠ్యాంశాలుగా నిర్ణయిస్తే, వారి బాల్యాన్ని అవి ధార్మిక పథంలోకి నడిపిస్తాయి. వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయి. ఉచితాల కోసం తాపత్రయపడకుండా ఆపుతాయి. ఉచితానుచిత జ్ఞానాన్ని వారికి అలవరుస్తాయి. ఆముక్తమాల్యదలోని ఖాండిక్య కేశిధ్వజోపాఖ్యానం- ఆ కావ్యానికి గుండెకాయ వంటిదని ప్రశస్తి రావడానికి ముఖ్య కారణాలేమిటి? ఆ కథలోని ధార్మిక నేపథ్యం, ప్రబోధ గుణం. గెలుపు



ఓటముల విషయంలో, కర్తవ్య నిర్వహణలో, అయాచిత అవకాశాల తిరస్కరణలో ప్రతిఫలించిన ధర్మస్వరూపమే- భారతీయతకు వన్నెలద్దుతూ వచ్చింది. లోకంలో ఇలాంటి కథలు ఒళ్లు మరిపించడమే కాదు, కళ్లు తెరుచుకొనేలా చేస్తాయి. దీనికి మన ప్రాచీన సాహిత్యమే గొప్ప ఆదరువు.

# జింక సామర్థ్యం పులి వేగం కన్న అధికము....



**కడప పెన్ పవర్ ఆగస్టు 4 :** పరిగెత్తడంలో జింక సామర్థ్యం గంటకు 90 కిలోమీటర్లు కాగా, పులి వేగం గంటకు 60 కిలోమీటర్లు మాత్రమే. అయినప్పటికీ, ప్రతిసారీ జింకను పులి వేటాడుతుంది. ఎందుకో తెలుసా?

భయం

పురాతన కాలం నాటి కథ..

ఒకప్పుడు మహిూసర్ అనే చిన్న రాజ్యం ఉండేది. పొరుగు రాజ్యం తమపై దాడి చేయబోతోందని గూఢచారుల ద్వారా ఒకరోజు

## సేకరణ బి.లక్ష్మీ ప్రసన్న....

రాజుకు తెలిసింది. ఈ వార్త ఖచ్చితమైనదేనని, కొద్ది రోజుల్లోనే పొరుగు రాష్ట్రం భారీ సైన్యంతో తమపై దాడి చేయబోతోందని, శత్రు సైన్యాన్ని అధిగమించడం చాలా కష్టమని వారు చెప్పారు. వార్త విన్న రాజు చాలా కంగారుపడ్డాడు. వెంటనే ఒక సమావేశాన్ని నిర్వహించి, అందరి సలహా కోరాడు, "ఇప్పుడు మనం ఓడిపోవడమో లేదా చనిపోవడమో ఖాయం, ఈ సమయంలో దీనికి పరిష్కారమార్గం ఎవరివద్దనైనా ఉంటే, వారు మాతో పంచుకోవచ్చు." వివేకవంతుడైన మంత్రి ఇలా అన్నాడు,"మహారాజా, మన ప్రాణాలకు ముప్పు ఎలాగూ ఉంది కాబట్టి, మనం పొరుగు రాజ్యంపై ఈ రోజే దాడి చేయడం మనకున్న ఏకైక పరిష్కారం." రాజు ఆశ్చర్యపోయాడు! "మంత్రి గారూ, మన సైన్యం చాలా చిన్నది, వారితో మనం ఎలా పోటీపడగలం?" మంత్రి మాట్లాడుతూ.. "మహాప్రభూ.. పొరుగు రాష్ట్రం ఇంకా ఇవాళ యుద్ధానికి సిద్ధంగా లేదు.. ఇప్పుడు వారిపై దాడి చేస్తే .... కనీసం గెలుస్తామన్న ఆశ కొంతైనా ఉంటుంది.. ఒకవేళ దాడి చేయకపోయినా మన విధ్వంసం ఎలాగూ ఖాయం. ఎందుకంటే కొద్ది రోజుల్లో ఆ పొరుగు రాష్ట్రం మన మీద ఎలాగూ దాడిచేస్తుంది." కాసేపు అలోచించి, రాజు అంగీకరించాడు. వెంటనే తన సైన్యాన్ని యుద్ధానికి సిద్ధం చేయమని ఆదేశించడంతో రాజ్య పౌరులందరూ కూడా సైన్యంలో చేరి యుద్ధానికి సన్నద్ధమయ్యారు.

పొరుగు రాజ్యానికి వెళ్లాలంటే ముందు, సైన్యం ఒక పెద్దనదిపై వంతెనను దాటవలసిఉంటుంది. తన సైన్యం వంతెనను దాటి పొరుగు రాజ్యంలోకి ప్రవేశించిన వెంటనే, మహారాజు ఆ వంతెనకు నిప్పు పెట్టి, వంతెనను ధ్వంసం చేశాడు. 'ఇప్పుడు ఇంక మనకు తిరిగి వెళ్ళే మార్గం లేదు, అయితే గెలవాలి, లేదంటే ఇక్కడే చనిపోయి ప్రాణాలు వదులుకోవాలి' అని సైన్యానికి చెప్పాడు. ఇప్పుడు సైన్యానికి యుద్ధంలో గెలవడం తప్ప, తమని తాము రక్షించుకోవడానికి వేరే మార్గం లేదు. ఇప్పుడు గెలవాలి లేదా చావాలి, ఓడిపోతామేమోనన్న భయం లేదు. సైనికులందరూ తమ సర్వశక్తులతో పోరాడడమే కాకుండా, పొరుగు రాష్ట్రం యొక్క పెద్ద సైన్యాన్ని ఓడించారు. రాజు తన సైన్యం వైఫల్యానికి దారితీసే అన్ని మార్గాలను మూసివేసాడు. అప్పుడు సైన్యం తన పూర్తి సామర్థ్యంతో పోరాడి విజయం సాధించింది. పులిని గెలవలేనేమోనన్న భయం జింక మనసులో ఉంటుంది. ఈ భయం వల్ల అది పదే పదే ఆగి వెనక్కి వెనక్కి తిరిగి చూస్తుంది. జింక మనస్సులోని భయం దాని వేగాన్ని తగ్గిస్తుంది, అందువల్ల పులి దానిని వేటాడగలుగుతుంది. "మన మనస్సు యొక్క పరాజయాలే మన ఓటములు, విజయాలు కూడా మనస్సు ద్వారానే ఏర్పడతాయి. కబీర్ ఇలా చెప్తారు - మనస్సును అధిగమించడం ద్వారా భగవంతుడిని కూడా కనుగొనగలం." అర్థం - జీవితంలోని గెలుపు ఓటములు మనసులోని భావాలు మాత్రమే. మన సామర్థ్యం కంటే భయం లేదా ఏ సమస్యా పెద్దది కాదు. మనందరికీ సంపూర్ణ ధైర్యంతో జీవిత మార్గంలో నడవగల సామర్థ్యం ఇవ్వబడింది. మనకు చేయవలసినదల్లా ఆ సామర్థ్యాన్ని పెంపొందించుకోవడమే! మన ప్రయత్నంలో జీవాన్ని నింపడం ద్వారా తీవ్రతను పెంపొందించే అంశం ఏమిటి? - మన వైఖరి, మన ఆసక్తి. వైఖరి విజయానికి 95 శాతం దోహదం చేస్తుంది. సంపూర్ణ విజయం కోసం, బలమైన వైఖరితో పాటుగా, సరైన మార్గాలు, సరైన మార్గదర్శకత్వం అవసరం.

**దాజీజి**

**హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం**

**అనువాదబృందం ఆంధ్రప్రదేశ్**

# తారస్ స్టోరీస్ కేఫ్ ప్రారంభోత్సవం







**కడప పెన్ పవర్ ఆగస్టు 4 :** కడప నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ గాంధీనగర్ స్కూల్ ఎదురుగా నూతనంగా ప్రారంభమైన "తారస్ కేఫ్ స్టోరీస్"ను టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి గారు ప్రారంభించారు. యువత ఆత్మస్థైర్యంతో వ్యాపార రంగంలోకి అడుగుపెడుతున్నందుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ ఇంచార్జ్ లోమడ మోహన్ రెడ్డి, 19వ డివిజన్ ఇంచార్జ్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే అత్యధిక సంక్షేమం అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్

## మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి



**గిద్దలూరు,పెన్ పవర్ ఆగస్టు 04 :** దేశంలోనే అత్యధిక సంక్షేమం అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. సోమవారం నాడు గిద్దలూరు నియోజకవర్గంలో మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా బేస్తవారిపేటలో రూ.1.83 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆ తరువాత కొమరోలు కసినపల్లిలో రూ.3.60 కోట్లతో నిర్మించనున్న 3311 కేవీ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారు. అనంతరం రాచర్ల మేడంవారి పల్లెలో రూ.3.90 కోట్లతో నిర్మించిన 3311 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ను మంత్రులిద్దరూ ప్రారంభించారు. ఈ సందర్భంగా గిద్దలూరులో జరిగిన బహిరంగ సభలో మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రం ప్రభుత్వం అమలు చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. ఫించన్ రూ. 200 నుంచి రూ. 2 వేలకు పెంచినా, రూ.2 వేల నుంచి రూ. 4వేలకు పెంచినా అది టీడీపీ ఘనతేనన్నారు. ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నా అమ్మఒడి ఇస్తానని చెప్పి జగన్ మోసం చేశాడు, మేము చెప్పిన మాట ప్రకారం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం ఇచ్చామన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాం. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కూడా త్వరలో ఇస్తాం. రూ.4 వేల కోట్లతో గిద్దలూరు, బనగానపల్లె కు 4 లైన్ల రోడ్డు నిర్మిస్తున్నాం, బేస్తవారిపేట నుంచి ఒంగోలుకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మిస్తున్నాం. సీఎం చంద్రబాబు నాయుడు దర్శి పర్యటన సెట్టింగ్ అని వైసిపి నేతలు మాట్లాడటం సిగ్గుచేటు, చంద్రబాబు నాయుడు ఎర్రటి ఎండలో రెండు గంటలపాటు రైతులు మధ్య గడిపారని, వైసీపీ నేతల కళ్ళకు పొరలు గమ్మి ఇష్టానుసారం మాట్లాడుతున్నారన్నారు. ప్రకాశం జిల్లాలో గెలిచిన ఇద్దరు వైసీపీ ఎమ్మెల్యేలు ఏనాడు అసెంబ్లీకి రాలేదు, వారికి ప్రజా సమస్యలు పట్ల చిత్తశుద్ధి లేదు. వెలుగొండ పూర్తికాకుండానే జగన్ జాతికి అంకితం చేసి జిల్లా ప్రజలను మోసం చేశాడని ఎద్దేవాచేశారు. మేం ఇచ్చిన మాట ప్రకారం మార్కాపురం జిల్లా చేస్తాం, వెలుగొండ పూర్తిచేసి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అశోక్ రెడ్డి, కందుల నారాయణ రెడ్డి, ఉగ్రనరసింహా రెడ్డి, యర్రగొండపాలెం టీడీపీ ఇన్చార్జ్ ఎరిక్షన్ బాబు, కూటమి నేతలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**పెన్ పవర్ ,కంభం ఆగస్టు 4 :** పట్టణాలతోపాటు ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలని అప్పుడే ప్రజలకు మేలు చేకూరుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టి పాటి రవికుమార్ ఎమ్మెల్యే అశోక్ రెడ్డి తెలిపారు .గిద్దలూరు నియోజకవర్గ పర్యటనలో భాగంగా కంభం పట్టణంలోని కందులాపురం సెంటర్‌లో స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తో పాటు జిల్లా ఎమ్మెల్యేలు మరియు ముఖ్య నాయకులతో కలిసి రూ.2.43 కోట్ల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులు, మరియు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ క్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు మంత్రి గొట్టిపాటి రవికుమార్ మరియు డోలాశ్రీ బాలవీరాంజనేయ స్వామి ఎమ్మెల్యే లు స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కమెండో జిపుల్లో 5వ తేదీలోగా ఇంటివద్దకే డెలివరీ

## “యాప్‌ల గోల తగ్గించాలి - ఐసిడిఎస్ కార్యాలయాల ఎదుట ఆందోళనలో అంగన్వాడీలు”





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 4:**సర్కార్ ప్రవేశపెట్టిన అనేక యాప్‌ల ద్వారా అంగన్వాడీలపై పెరిగిన పని భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ, సోమవారం అంగన్వాడీ ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా ఐసిడిఎస్ కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గడుతూరి సత్యనారాయణ మాట్లాడుతూ, “యాప్‌ల గోల తగ్గించకపోతే పోరాటం ఆగదు” అని తీవ్రంగా హెచ్చరించారు. ప్రభుత్వంతో పాటు అధికారులు ఇప్పటివరకు వారి విన్నపాలపై స్పందించకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ నిరసనలో భాగంగా, చాలామంది అంగన్వాడీ ఉద్యోగులు “సరిగ్గా పనిచేయని సెల్‌ఫోన్లు మాకు వద్దు” అంటూ తమ వద్ద ఉన్న ఫోన్లను సంబంధిత ఐసిడిఎస్ పీఓ కార్యాలయాల వద్దకు తీసుకువచ్చి అందజేశారు. కొన్ని ప్రాంతాల్లో సిబ్బంది ఫోన్లు స్వీకరించేందుకు నిరాకరించడంతో, ఆఫీసుల ఎదుటే భీష్మించి కూర్చుని నిరసన తెలియజేశారు. చివరికి ఫోన్లను కార్యాలయాల్లో ఉంచి, ఆ క్షణాన్ని ఫోటోలు తీసి ప్రదర్శన చేశారు.ఈ కార్యక్రమంలో గూడెం కొత్త వీధి మండల అంగన్వాడీ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు ఎల్. సత్యవతి, సోమలి అప్పలనరస, కోశాధికారి జి. వెంకటి, భువనేశ్వరి, చిరంజీవి మేరీ తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడీలపై మానసిక ఒత్తిడి పెంచే విధంగా ప్రభుత్వం ఐదు యాప్‌లను అనివార్యంగా అమలు చేయడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్య పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## పిల్లల దత్తత ప్రక్రియను నిర్వహించాలి

- సంబంధిత పోస్టర్లు ఆవిష్కరించిన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, ఆగస్టు 04 :** కేంద్ర ప్రభుత్వం నూతనంగా రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం పిల్లల దత్తత ప్రక్రియను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పాన్ కార్డు, ఆదాయ, వయస్సు, నివాస, వివాహ, ఆరోగ్య ధృవీకరణ పత్రాలను సమర్పించాల్సి ఉంటుం దని, ఈ మేరకు ప్రజలకు అవగాహన కల్పించా లని పేర్కొంటూ సంబంధిత పోస్టర్లు సోమవా రం జరిగిన పీజీఆర్ఎస్ లో ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సూచనలు చేశారు. దత్తత తీసుకోవాలనుకునే వారు అదనపు సమాచారం కొరకు దగ్గరలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని, ఐసీడీఎస్ పీడీ, ఇతర అధికారులను గానీ, జిల్లా బాలల పరిరక్షణ అధికారిని గానీ లేదా డబ్ల్యూ డబ్ల్యూ ఎస్.సి ఎ ఆర్ ఎ.డబ్ల్యూ. సి.డి.జి ఓ వి.ఇన్ వెబ్ సైట్ ను సంప్రదించవ చ్చని సూచించారు. పోస్టర్ ఆవిష్కరణలో ఆయనతో పాటు జేసీ కె.మయూర్ అశోక్, డీఆర్వో భవానీ శంకర్, ఐసీడీఎస్ పీడీ రామలక్ష్మి పాల్గొన్నారు.


## అభివృద్ధి-సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

- టిడిపి ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి ముక్కలి మహేష్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 4:**అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు సమన్వయంగా కొనసాగాలంటే అభివృద్ధి–సంక్షేమం కూటమి ప్రభుత్వమే మార్గమని మాజీ ఉమ్మడి జిల్లా టీడీపీ కార్యదర్శి ముక్కలి మహేష్ అభిప్రాయపడ్డారు.ప్రజల సంక్షేమం కోసం ఈ కూటమి తీసుకువచ్చే విధానాలు ప్రజల జీవితాలను మెరుగుపరుస్తాయని ఆయన పేర్కొన్నారు.మహేష్ మాట్లాడుతూనే వృద్ధాప్య, వితంతు పింఛన్లను ఏకకాలంలో రూ.4000కి పెంచడం,తల్లి కి వందనం పథకం కింద ఒకే ఇంట్లో చదివే విద్యార్థుల సంఖ్యను అనుసరించి అందరికీ వర్తింపజేయడం,మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం ఇవ్వడం, గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం, గిరిజనులకు ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా లక్ష రూపాయలు మంజూరు చేయడం,రైతులకు పీఎం కిసాన్‌తో కలిపి “అన్నదాత సుఖీభవ” పథకం ద్వారా రూ.20,000 మద్దతు అందించడం,గిరి రైతుల పంటలకు గిట్టుబాటు ధర నిర్ధారణ,ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వంటి సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వ విశిష్టతనిని ప్రతిబింబిస్తున్నాయన్నారు.

“అభివృద్ధి, సంక్షేమం ఈ రెండూ కళ్లలా ఈ కూటమికి ప్రాణం. కాబట్టే ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి%–%సంక్షేమం కూటమి ప్రభుత్వమే అవసరం,” అని ముక్కలి మహేష్ స్పష్టంచేశారు.





- 69 సబ్ డిపోలు ఏర్పాటులి
- పౌర సరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,ఆగష్టు 04:** ఒకటి రెండు కిలోమీటర్ల దూరం ఉన్న లబ్దిదారులకు కమెండో జిపుల్లో 5వ తేదీలోగా ఇంటివద్దకే నిత్యావసర సరుకులు అందజేయడం జరుగుతుందన్నారు.

సోమవారం పౌర సరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ అల్లూరి సీతారామరాజు జిల్లా (పాడేరు) పర్యటనలో పాడేరు మండలం మినుములూరు లో డిఆర్ డిపో, అలాగే సుంద్రుపుట్టులో మండల స్థాయి గోదాములు(ఎం.ఎల్.ఎస్ పాయింట్స్) పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలో పౌరసరపరాల శాఖ, గిరిజన కార్పోరేటివ్ వ్యవస్థ నుంచి ప్రతి గ్రామంలో రేషన్ అందుతుంది అనే అంశంపై క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేయడం కోసం ఈ పర్యటన అన్నారు. రాబోయే రోజుల్లో ఈ వ్యవస్థను ఇంకొంచెం ప్రక్షాళన చేసి ఆధునీకీకరణ ఆలోచనతోటి తప్పకుండా వీళ్ళందరూ కోరినట్టు వాళ్ళకు కావలసిన నిత్యావసర సరుకులు ఇక్కడే తక్కువ ధరకు అందించడానికి కావలసిన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.ఒకటి రెండు కిలోమీటర్ల దూరం ఉన్న లబ్దిదారులకు కమెండో జిపుల్లో పద్ధతి ప్రకారం అందజేయుటకు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఎండిఓ వాహనాల ద్వారా పూర్తి స్థాయిలో పంపిణి సక్రమంగా జరగలేదని,ఎక్కడో ఒక్క చోట కొంత సమయం అందుబాటులో ఉంచేవారని ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అయ్యారన్నారు.షాప్ ల ద్వారా పంపిణి చేయడం వలన 1వ తేదీ నుండి 15వ తేదీలోగా వెళ్లి తెచ్చుకోవచ్చుని, ఈ అవకాశాన్ని అందరికి సంతృప్తికరంగా మార్పును హర్షిస్తున్నారన్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం ఉన్నా వాటిని పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అదే విధముగా పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మన రాష్ట్రము మరింత గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి అహర్నిశలూ అందరం కృషి చేస్తున్నామన్నారు.ఈ పరిశీలనా కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్,డాక్టర్. ఎం.జె. అభిషేక్ గౌడ, జిల్లా పౌర సరఫరాల అధికారి బి మోహన్ బాబు, మాజీ శాసన సభ్యులు గిడ్డి ఈశ్వరి, జనసేన పార్టీ నాయకులు డాక్టర్ వంపూరి



గంగులయ్య సిఎస్డిటి ప్రశాంత్,పౌర సరఫరాల అధికారులు సిబ్బంది ఉన్నారు.

## యూరియా కొరత మరియు రైతాంగం సమస్యలు





- జిల్లా రైతాంగం తరపున జిల్లా కలెక్టర్ వినతిపత్రం
- రైతు భరోసా కేంద్రాలను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసింది
- రైతులకు కావలసిన యూరియాను వెంటనే సప్లే చేయాలి
- కూటమి ప్రభుత్వం పాలనలో 250మంది అన్నదాతలు ఆత్మహత్యచేసుకున్నారు
- రాష్ట్రంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉంది..
- వై.యస్.ఆర్.సి.పి విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కె.కె రాజు

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 4 :**వైఎస్ఆర్సీపి పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశా లు మేరకు.. జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె.రాజు ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం లో యూరియా కొరత మరియు రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు పై జిల్లా రైతాంగం తరపున ఆ సమస్యలు పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ గారికి పార్టీ ముఖ్య నాయకులు తో కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ.రైతును రాజుగా చూడాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలో జగన్మోహన్ రెడ్డి గారు రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతు పంట విత్తనం వేసిన దగ్గర నుండి పంటకు మద్దతు ధర వచ్చేవరకు రైతన్న లకు జగన్ సర్కారు భరోసాగా ఉండేది అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు, ఎరువులు , పంపిణీ చేస్తే రైతు భరో సా కేంద్రాలకు రైతులు వచ్చినప్పుడు జగన్ గారు గుర్తుకు వస్తారని కక్షతో కూటమి ప్రభు త్వం రైతు భరోసా కేంద్రాలు నిర్వీర్యం చేసిందని అన్నారు.ఈ రాష్ట్రంలో ప్రతి జిల్లాలో రైతులకు కావలసిన యూరియా కేటాయింపు విషయంలో డిమాండ్ కు సరిపడా సప్లై లేదని మండిప డ్డారు.రాజకీయాల్లో 40 సంవత్సరాలు అనుభ వం ఉందని సంపద సృష్టిస్తానని కల్లబొళ్ళు కబుర్లు చెప్పిన చంద్రబాబు రైతన్నకు కావలసిన యూరియా సరఫరా చేయలేక పోతున్నారు అని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా రైతులు మేలు కోరి రైతు సంక్షేమంను దృష్టిలో పెట్టుకొని రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతు లకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ అంటే దేశానికి అన్నపూర్ణ వంటిదని అలాంటి రాష్ట్రాన్ని వ్యవసాయ రంగంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వము ఏర్పడిన ఈ 14 నెలలు కాలంలో రాష్ట్రంలో 250 మంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారంటే వ్యవసాయ రంగాన్ని ఈ కూటమి ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యం చేస్తుందో ప్రజలందరూ అర్థం చేసుకోవాలని అన్నారు. రైతు సంక్షేమానికి జగన్ గారు ఇస్తున్న సంక్షేమానికి మించి రైతు భరోసా” పథకం ద్వారా రైతులకు భరోసా ఇస్తామని ప్రమాణం చేసిన కూటమి నాయకులు ఇప్పుడు రైతన్నలకు న్యాయం చేయడం లేదని మండి పడ్డారు. నిన్న రైతు భరోసా కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ నేను బ్రతికి ఉన్నంత వరకు రైతుకు భరోసా అనేది ఉండదు అని చంద్రబాబు నాయుడు అన్న మాటలకు రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని వారికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రంలో అన్నదాత సంతోషంగా ఉంటేనే దేశం బాగుపడుతుందని వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉందని ఈ రాష్ట్రంలో అన్నదాత లను ఆదుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో శాసన మడలి సభ్యురాలు వరుదు కల్యాణి , సమన్వయ కర్తలు మళ్ళ విజయ ప్రసాద్ , మొల్లి అప్ప రావు, జిల్లా పరిశుత్తు వైస్ చైర్మన్ సుంకరి గిరి బాబు , డిప్యూటీ మేయర్ కటుమురి సతీష్ , పార్టీ కార్యాలయం పర్యవేక్షకులు రవి రెడ్డి, రాష్ట్ర అనుబంధ విభాగ అధ్యక్షులు పేర్ల విజయ చంద్ర , పార్టీ ముఖ్య నాయుకులు జహీర్ అహ్మద్ , గోలగాని శ్రీనివాస్ , అల్లంపల్లి రాజ బాబు , ఎం.పి.పి రాంబాబు , మండలమ అధ్యక్షులు బంకు సత్యం , జిల్లా ప్రధాన కార్యదర్శులు ముువ్వల సురేష్, జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులు అబంటి నాగ శైలేష్ , పెడాడ రమణి కుమారి, సనపాల రవీంద్ర భరత్, బోని శివ రామకృష్ణ, పీలా ప్రేమ కిరణ్ జగదీష్, కర్రి రామి రెడ్డి, వంకాయల మారుతి ప్రసాద్, నీలి రవి, రాష్ట్ర , కార్పొటర్లు శశికళ , బిపిఎన్ కుమార్ జైన్ , జిల్లా పార్టీ మరియు అనుబంధ కమిటి పల్ల దుర్గారావు డా. మంచా నాగ మల్లేశ్వరి , మక్సూద్ అహ్మద్ , ఎమ్మండి సత్యనారాయణ, కంచుమూర్తి పద్మ శేఖర్ , శ్రీదేవి వర్మ , బొర్రా విజయ లక్ష్మి , రామ కృష్ణ రెడ్డి , అప్పన్న , శిరీష్ , మజ్జి జ్యోతి , మధుసూదన్ రెడ్డి , రామ్ భక్త నాయుడు , సత్యవతి, పార్వతి తదితరాలు పాల్గొన్నారు.

## నేటి నుండే రైతు సదస్సులు...!

- రెండు నెలలు మంగళ, బుధవారాల్లో
- మండల వ్యవసాయ అధికారిణి భానుప్రియ వెల్లడి



**కొయ్యూరు పెన్ పవర్ ఆగస్టు 4 :**మండలంలో అన్నిరెవిన్యూ గ్రామాల్లోను ఈ నెల మంగళవారం 5 వ తేదీ నుండి ప్రతి మంగళ, బుధవారం వరాల్లో 2 నెలల పాటు రైతు సదస్సులు నిర్వహించడం జరుగుతుంది అని మండల వ్యవసాయ అధికారిణి భానుప్రియ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజా ప్రతినిధులు, పిసా కమిటీ సభ్యులు, రైతు సంఘాలు, రైతులు ఈ సదస్సులకు హాజరయ్యి విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## నేటి నుండే రైతు సదస్సులు...!

- రెండు నెలలు మంగళ, బుధవారాల్లో
- మండల ఇంచార్జ్ వ్యవసాయ అధికారి టి.మధుసూదన్ రావు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 4:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో అన్నిరెవిన్యూ గ్రామాల్లోను ఈ నెల మంగళవారం 5 వ తేదీ నుండి ప్రతి మంగళ, బుధవారం వరాల్లో 2 నెలల పాటు రైతు సదస్సులు నిర్వహించడం జరుగుతుంది అని మండల ఇంచార్జ్ వ్యవసాయ అధికారి తుచ్చా మధుసూదన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజా ప్రతినిధులు, పిసా కమిటీ సభ్యులు, రైతు సంఘాలు, రైతులు ఈ సదస్సులకు హాజరయ్యి విజయవంతం చేయాలని కోరారు.

## హైదరాబాద్‌లో నాన్ స్టాప్ వర్షం.. రిచ్ ఏరియాలో రచ్చ లేపిన వాన.. ఎక్కడెక్కడ ఎంత కురిసిందంటే..



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో వాన బీభత్సం సృష్టించింది. సోమవారం (ఆగస్టు 04) మధ్యాహ్నం మొదలైన వాన నాన్ స్టాప్ గా కురుస్తూ నగరాన్ని ముంచేసింది. కుండపోత అనే పదం కూడా తక్కువే అన్నట్లుగా కురిసిన వానకు నగరంలో ఎక్కడ చూసినా నీళ్లతో వాగులు, చెరువులను తలపించాయి. రోడ్లన్నీ నదులను గుర్తు చేశాయి. సుమారు గంటకు పైగా వర్షం కురుస్తూనే ఉంది. పలు ప్రాంతాల్లోమోస్తరు నుంచి భారీ వర్షం కురుస్తోంది. ఇవాళ కురిసిన వర్షంలో సిటీలోనే సంపన్న ఏరియాగా పేరున్న జూబ్లీహిల్స్ లో అత్యధిక వర్షపాతం నమోదైంది. కంటిన్యూగా జడివాన కురిసినట్లుగా వర్షం దంచికొట్టడంతో జూబ్లీహిల్స్ లో 7.4 %ఎఎ% వర్షపాతం నమోదైనట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది. గంటలోగా ఇంత వర్షపాతం నమోదవ్వడం చాలా కాలం తర్వాత నగర వాసులు చూస్తున్నారు. జూబ్లీహిల్స్ తర్వాత మెహిదీపట్నంలో 5.3 %ఎఎ% వర్షం కురిసింది. ఆ తర్వాత శ్రీనగర్ కాలనీ లో 5 సెంటీమీటర్ల వాన నమోదైంది. ఆ తర్వాత వర్షపాతం వరుసగా బంజారాహిల్స్ 4.6, యూసఫ్ గూడా 3.9 , ఖైరతాబాద్ 3.6 , మైత్రివనం 3.4, కూకట్ పల్లి3, మెహిదీపట్నం 3 సెంటీమీటర్ల వర్షపాతం నమోందైంది. మరోవైపు రాజేంద్రనగర్, కాప్రా, చర్లపల్లి, గాంధీభవన్, అత్తాపూర్, ఫలక్నామా, మల్కాజిగిరి, మూసాపేట్, ఏఎస్ రావు నగర్, మాదాపూర్, మల్లపల్లి, గోషామహల్, ఆనంద్ బాగ్ ఏరియాల్లో 2 cm వర్షం కురిసినట్లు వాతావరణ కేంద్రం పేర్కొంది. ఇక భారీ వర్షం కారణంగా నగరవాసులు బయటికి రావద్దని సిటీ ట్రాఫిక్ పోలీసులు, హైడ్రా అధికారులు సూచించారు. నాలాలు పొంగుతుండటంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో భారీ ట్రాఫిక్ జాం అవుతున్న కారణంగా.. రోడ్లపైకి వస్తే ట్రాఫిక్ లో ఇరుక్కుంటారని హెచ్చరించారు. వాన నిలిచే వరకు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు.

## హైదరాబాదే కాదు.. రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్న వానలు.. ఈ జిల్లాలకు భారీ వర్ష సూచన



**హైదరాబాద్ పెన్ పవర్:** పది పదిహేను రోజులు వర్షాలు లేక పంటలు ఎండుతున్న రైతులకు వాతావరణం చల్లటి జల్లులతో తీపి కబురు చెప్పింది. సోమవారం (ఆగస్టు 04) తెలంగాణ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్ లో కుండపోత వాన కురవటంతో రాష్ట్రం అంతటా విస్తరించే అవకాశం ఉందని ముందుగా వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. అనుకున్నట్లుగానే వర్షాలు రాష్ట్రం అంతటా విస్తరించాయి. పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తుంటే.. మరికొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తుండటం రైతులకు కాస్త రిలీఫ్ అని చెప్పవచ్చు. రంగారెడ్డి, వికారదాబాద్, నల్గొండ జిల్లాల్లో కొన్ని ఏరియాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఆదిలాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, మహబూబ్ నగర్, మంచిర్యాలు, మెదక్, నాగర్ కర్నూల్, నల్గొండ, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, జిల్లాలలో తదుపరి 2-3 గంటల్లో తేలికపాటి వర్షం కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. గాలి వేగం గరిష్టంగా గంటకు 40 కి.మీ కంటే తక్కువ (గాలులలో) ఉండగా.. తేలికపాటి ఉరుములతో కూడిన వర్షాలు వచ్చే అవకాశం వుందని తెలిపారు. మరోవైపు హైదరాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, జిల్లాలలో తదుపరి 2-3 గంటల్లో మోస్తరు వర్షం వచ్చే అవకాశం వుంది.

## పంజాగుట్ట నిమ్స్ దగ్గర భారీ వర్షానికి విరిగి పడిన చెట్టు.. కారు జస్ట్ మిస్.. బైక్ తుక్కతుక్కు..



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో వర్షం భయంకరంగా కురుస్తోంది. సోమవారం (ఆగస్టు 04) మధ్యాహ్నం మూడున్నర ప్రాంతంలో మొదలైన వాన.. సాయంత్రం అయినా కూడా వదలకుండా దంచికొడుతూనే ఉంది. వాన బీభత్సానికి రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. కొన్ని ఏరియాల్లో మనిషిలోతు నీళ్లు నిలిచిపోవడంతో వాహనాలు మునిగిపోయాయి. అమీర్ పేట్, మైత్రీవనం ఏరియాల్లో బస్టాప్ లోని కుర్చీలు కూడా మునిగిపోయేలా నీళ్లు నిలిచిపోయాయి. దీంతో భారీగా ట్రాఫిక్ జాం అయ్యింది. భారీ వర్షానికి పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రి వెనుకవైపు పెద్ద చెట్టు విరిగిపడింది. పంజాగుట్ట-బంజారాహిల్స్ రూట్ లో నిమ్స్ వెను చెట్టు విరిగిపడటంతో ట్రాఫిక్ జాం అయ్యింది. చెట్టు విరిగి బైక్ మీద పడటంతో తుక్కుతుక్కు అయిపోయింది. బైక్ ఇకనుంచి ఉపయోగించలేని విధంగా మారిపోయింది. మరోవైపు వానకు మెల్లగా వెళ్తున్న కారు జస్ట్ మిస్సయ్యింది. కారు ముందలిభాగం బ్యానెట్ పై చెట్టు పడటంతో డ్రైవర్ సేఫ్ అయ్యాడు. కారు ముందుభాగం కాస్త డ్యామేజ్ అయ్యింది. పెద్ద ప్రమాదం తప్పడంతో మెల్లగా కారును వెనకకు తీసి ఊపిరి పీల్చుకున్నారు. నాంపల్లి స్టేషన్ రోడ్ లోని కామత్ హోటల్ లోకి భారీగా వర్షపు నీరు చేరుకుంది. హోటల్ లో లంచ్ చేయడానికి వచ్చిన కస్టమర్లు ఇరుక్కుపోయారు. మరోవైపు కూకట్ పల్లి అల్విన్ కాలనీలో రోడ్లు నదుల్లా ప్రవహిస్తూ స్థానికులను భయభ్రాంతులకు గురిచేశాయి. వరదకు రెండు బైకులు కొట్టుకొచ్చాయంటే ఎంత వరద వచ్చిందో అర్థం చేసుకోవచ్చు.

# కొరియన్ నటుడు సాంగ్ యంగ్ క్యూ హఠాన్మరణం.. మృతిపై అనుమానాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** కొరియన్ సినీ పరిశ్రమలో విషాదం నెలకొంది. ప్రముఖ నటుడు సాంగ్ యంగ్ క్యూ ( 55) ( %వాశీఅస్త్ర్ శీబఅస్త్ర-నఎబ%) కన్నుమూశారు. వారం రోజుల క్రితం ఆయన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో చిక్కుకోవడం, దాని వల్ల తీవ్రమైన విమర్శలు ఎదుర్కోవడం జరిగింది. ఇప్పుడు ఆయన హఠాన్మరణం సినీ పరిశ్రమను , అభిమానులను ద్రిగ్భాంతికి గురి చేసింది. గేంగ్గి ప్రావిన్స్ లోని యాంగిన్ పట్టణంలో ఉన్న తన టౌన్ హౌస్ సమీపంలో పార్క్ చేసిన వాహనంలో సాంగ్ యంగ్ క్యూ అపస్మారక స్థితిలో కనిపించారని పోలీసులు తెలిపారు. ఆదివారం ఉదయం 8 గంటల సమయంలో మరణించినట్లు వైద్యులు ప్రకటించారు. అయితే ఆయన మరణానికి గల కారణాలపై ఇంకా స్పష్టత రాలేదు. సాంగ్ యంగ్ క్యూ మరణంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గత నెలలో సాంగ్ యంగ్ క్యూ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో చిక్కుకున్నారు. ఆయన బ్లడ్ లో ఆల్కాహాల్ స్థాయి కూడా ఎక్కువగా ఉన్నట్లు తేలడంతో డ్రైవింగ్ లైసెన్స్ కూడా ప్రభుత్వం రద్దు చేసింది. అంతే కాకుండా ఆయన నటిస్తున్న 'షేక్స్ పియర్ ఇన్ లవ్' అనే నాటకం నుంచి కూడా తొలగించారు. ఈ ఘటన సాంగ్ దశాబ్దాల ఆయన కెరీర్‌కు పెద్ద మచ్చగా మారింది. ఈ వివాదంతో సాంగ్ జీవితం ఒక్కసారిగా తల్లకిందులైంది. దీంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారని ఆయన సన్నిహితులు తెలిపారు. మీడియా, ప్రజల నుంచి వచ్చిన విమర్శలకు ఎంతో బాధపడ్డారని చెప్పారు. సాంగ్ యంగ్ క్యూ 1994లో తన నటనా జీవితాన్ని ప్రారంభించారు. ఎన్నో సినిమాలు, టీవీ డ్రామాలు, నాటకాల్లో నటించి మంచి గుర్తింపును సొంతం చేసుకున్నారు. ఈ విషద సమయంలో ఆయన అభిమానులు, సినీ నటీనటులు తమ సంతాపాన్ని తెలియజేస్తున్నారు. అయితే ఆయన మరణంపై అభిమానులు పలు అనుమాలు వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల దర్యాప్తులో సాంగ్ మరణానికి అసలు కారణం తేలనుంది.

# సోనియాగాంధీ విషయంలో అదే జరిగింది.. డీకే సంచలన వ్యాఖ్యలు..



**హైదరాబాద్ పెన్ పవర్:** కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ గురించి పరిచయం అవసరం లేదు. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు ఆయన చేసిన కృషి, చూపిన తెగువ మామూలుది కాదు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని ఎదురొడ్డి రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తెచ్చారు. కేవలం ఆయన విసిరిన పాచికల వల్లే నేడు కర్ణాటక కాంగ్రెస్ హస్తంలో ఉందన్న వాదనలు ఇప్పటికీ వినిపిస్తున్నాయి. సాధారణ కార్యకర్త నుంచి మొదలైన డీకే జీవితం అంచెలంచెలుగా ఎదిగింది. పార్టీ ముఖ్య నాయకుల సమావేశాలు ఏర్పాటు చేయడం. వాటిని నిర్వహించడం లాంటివి చేస్తూ పార్టీ అధినాయకురాలు సోనియాగాంధీ చూపులో పడ్డారు డీకే శివకుమార్. కన్నడనాట సిద్ధరామయ్యకు మంచి గుర్తింపు ఉంది. ఆయన చాలా సార్లు ముఖ్యమంత్రి పదవిలో కొనసాగారు. చివరి సారి సైతం 2023లో కాంగ్రెస్ గెలిచింది. ఈ గెలుపు నేపథ్యంలో పార్టీ ఎవరికి సీఎం పదవి ఇస్తుందోనని అంతా ఆశగా ఎదురు చూశారు. ఆ సమయంలోనే డీకే శివకుమార్ పేరు బాగా వినిపించింది.

**పార్టీని పదవిలోకి తెచ్చింది అతనే..!**

చివరిసారి శాసన సభ ఎన్నికల్లో అధిక సీట్లు సాధించిన కాంగ్రెస్ సిద్ధరామయ్యను సీఎం చేసింది. డీకే శివకుమార్ కు డిప్యూటీ సీఎం ఇచ్చింది. అప్పటి నుంచి చాలా సందర్భాల్లో డీకే సీఎం కాబోతున్నారంటూ పుకార్లు రావడం ప్రారంభమైంది. సిద్ధ రామయ్య, పార్టీ పెద్దలు సైతం ఇది కేవలం పుకార్లు మాత్రమేనని తానే సీఎం అంటూ చెప్పుకస్తున్నారు. అయితే.. కొన్నాళ్లు సీఎం సిద్ధరామయ్య, ఆ తర్వాత డీకే అన్నట్లుగా పార్టీలో అంతర్గతంగా ప్రచారం జరుగుతూనే ఉంది. ఎప్పుడు ఈ చర్చ వచ్చినా పార్టీ తొక్కిపెడుతూ వచ్చింది. ఇటీవల మళ్లీ ఇదే ప్రచారం జోరుగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో జర్నలిస్టులు డీకేను సీఎం మార్పు విషయంలో స్పందించాలంటూ కోరారు. దీనికి ఆయన స్పందించారు.

**డీకే వ్యంగ్యస్త్రాలు..**

పదవి అనుభవించిన వారికంటే త్యాగం చేసిన వారికే ఎక్కువ గౌరవం ఉంటుందని ఆయన వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఈ వ్యాఖ్యలు సిద్ధ రామయ్యను ఉద్దేశిస్తూ అన్నట్లు చర్చ జరుగుతోంది. ఇది చెప్పిన ఆయన సోనియా గాంధీ త్యాగం గురించి మాట్లాడారు. 2004లో సోనియా గాంధీ అతిపెద్ద త్యాగం చేసిందని, తనకు అధికారం ముఖ్యం కాదని ప్రధాని పదవిని సైతం వదులుకుందని చెప్పుకచ్చారు. కానీ ఇప్పటికీ చిన్న చిన్న పదవులను కూడా వదులుకునేందుకు కొందరు ఇష్టపడడం లేదని.. కనీసం అధికారంను పంచుకునేందుకు సైతం ఇష్టపడడం లేదని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు నేరుగా సిద్ధ రామయ్యను ఉద్దేశించనవేనని కర్ణాటకకు మొత్తం అవగతమే.

**డీకే వ్యాఖ్యలతో కన్నడనాట జోరుగా చర్చ..**

డీకే శివకుమార్ నర్మగర్భంగా మాట్లాడడం కన్నడనాట చర్చకు దారి తీసింది. సీఎం పదవి గురించే డీకే మాట్లాడారని తెలుస్తోంది. పదవి పంపకం గురించి మొదలే పార్టీలో చర్చ జరిగిందా..? సిద్ధ రామయ్య పదవిని వదులుకునేందుకు ఎందుకు ఇష్టపడడం లేదు.. దాదాపు రెండేళ్లు పూర్తయిన తర్వాత ఈ టాపిక్ రావడంపై కొంత చర్చ నడుస్తోంది.

# కేటీఆర్ కు కవిత రాఖీ కడుతుందా?



**హైదరాబాద్ పెన్ పవర్:** రాఖీ పండుగ సమీపిస్తున్న వేళ.. కల్వకుంట్ల కవిత, కేటీఆర్ మధ్య బంధం మరోసారి రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో కవిత మాట్లాడుతూ.. "రాజకీయాలు వేరు, బంధాలు వేరు. ఈ ఏడాది అన్నయ్య కేటీఆర్‌కు రాఖీ కట్టుతాను" అని స్పష్టం చేశారు. అయితే ఆ ఇంటర్వ్యూలో ఆమె చెప్పిన కొన్ని విషయాలు, ఆ తర్వాత చేసిన వ్యాఖ్యలు చూస్తే ఆమె మనసులో మాత్రం అసంతృప్తి ఉన్నట్టుగా కనిపిస్తోంది. గతేడాది ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయి తీహార్ జైలులో ఉండటం వల్ల కవిత తన అన్నయ్యకు రాఖీ కట్టలేకపోయారు. ఇప్పుడు ఆమె బయటకు వచ్చి రాజకీయంగా చురుగ్గా ఉన్నప్పటికీ, పార్టీలో ఆమె పరిస్థితి మాత్రం ప్రశ్నార్థకంగా మారింది.

**పార్టీలో మౌనంపై అసంతృప్తి**

ఇంటర్వ్యూ తర్వాత రోజునే కవిత తన అన్న కేటీఆర్‌ను ఉద్దేశించి పరోక్షంగా మాట్లాడినట్టుగా కనిపించింది. "తీన్మార్ మల్లన్న చేసిన వ్యక్తిగత వ్యాఖ్యల్ని ప్రజలు తీవ్రంగా ఖండించారు. కానీ మా పార్టీ నాయకులు మాత్రం మౌనంగా ఉన్నారు" అని మీడియా ముందు వ్యాఖ్యానించారు. అంతేకాకుండా పార్టీలోని సీనియర్ నేతలే తనపై కుట్రలు చేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. దీంతో బీఆర్ఎస్ లోపలి విభేదాలు మరోసారి వెలుగులోకి వచ్చాయి. ఈ వ్యాఖ్యలు కేటీఆర్, హరీష్ రావు, సంతోష్ రావుల వైపు ఆమె అనుమానాలు ఉన్నట్టుగా రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. రాఖీ వేడుకకు ముందు ఆమె ఇలా పరోక్షంగా విభేదాలను ప్రస్తావించడం ఈ అనుమానాలకు మరింత బలం చేకూర్చుతోంది.

**జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలు, కవిత కౌంటర్**

ఇదే సమయంలో బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి కవితను ఉద్దేశించి చేసిన ఘాటు వ్యాఖ్యలు పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చాయి. "కవిత మేము పట్టించుకోవాల్సినంత నాయకురాలు కాదు. కేసీఆర్ వల్లే ఆమెకు ఎమ్మెల్సీ పదవి దక్కింది. ఆమె స్థానిక ఎన్నికల్లో కూడా గెలిచే స్థాయి లేదు" అని ఆయన అన్నారు. దీనిపై కవిత తీవ్రంగా స్పందిస్తూ జగదీశ్ రెడ్డిని 'లిల్లిపుట్ లీడర్' అంటూ విమర్శించారు. నల్గొండ జిల్లాలో పార్టీ ఘోర పరాజయానికి ఆయనే కారణమని కూడా ఆరోపించారు. కవిత అభిప్రాయం ప్రకారం జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలు కేటీఆర్ అనుమతితోనో లేదా ఆయన మెప్పు పొందేందుకో చేస్తున్నట్టుగా ఆమె అనుమానిస్తున్నారు. ఈ రెండింటిలో ఏది నిజమైనా సరే.. అన్న-చెల్లెళ్ల మధ్య అంతర్గత విభేదాలు తీవ్ర స్థాయిలో ఉన్నాయని సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది రాఖీ పండగ రోజున కవిత నిజంగా కేటీఆర్‌కు రాఖీ కడతారా, లేదా ఈ రాజకీయ విభేదాల వల్ల వారి బంధం మరింత దూరం అవుతుందా అనేది ఆసక్తికరంగా మారింది. ఈ ప్రశ్నకు సమాధానం తెలుసుకోవాలంటే ఆ రోజు వరకు వేచి చూడాల్సిందే.

# బుమ్రా ఆల్ టైమ్ రికార్డ్ సమం: ఇంగ్లాండ్ గడ్డపై చరిత్ర సృష్టించిన మహ్మద్ సిరాజ్





**హైదరాబాద్ పెన్ పవర్:** బ్రిటన్: ది ఓవల్ స్టేడియం వేదికగా జరిగిన ఐదో టెస్టులో టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించిన భారత పేసర్ మహ్మద్ సిరాజ్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఇంగ్లాండ్‌లో జరిగిన ఒక టెస్ట్ సిరీస్‌లో భారత్ తరపున అత్యధిక వికెట్లు (23) తీసిన బౌలర్?గా రేర్ ఫీట్ నెలకొల్పాడు. ఇప్పటి వరకు ఈ రికార్డ్ టీమిండియా పేస్ గుర్రం జస్ప్రీత్ బుమ్రా పేరిట ఉండేది. ఇంగ్లాండ్?పై ఒక టెస్ట్ సిరీస్?లో 23 వికెట్లు తీసి ఈ జాబితాలో టాప్?లో ఉన్నాడు బుమ్రా. తాజాగా జరిగిన అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో సిరాజ్ బుమ్రా రికార్డును సమం చేశాడు సిరాజ్. ఈ సిరీస్?లో 23 వికెట్లు పడగొట్టిన మియాబాయ్.. బుమ్రాతో కలిసి సంయుక్తంగా టాప్ ప్లేసులో కొనసాగుతున్నాడు. ఓవల్ టెస్టులో ఐదు వికెట్లతో చెలరేగిన సిరాజ్ మరో ఘనత కూడా సాధించాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ లో ఫైవ్ వికెట్ హాల్ సాధించడం హైదరాబాదీ పేసర్‌కు ఇది ఐదోసారి. తద్వారా టీమిండియా ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ రికార్డును సమం చేశాడు సిరాజ్. అక్షర్ పటేల్ కూడా డబ్ల్యూటీసీలో ఐదు సార్లు ఐదు వికెట్లు సాధించాడు. ఓవరాల్‌గా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో భారత తరుపున అత్యధిక సార్లు ఫైవ్ వికెట్ హాల్ సాధించిన బౌలర్ల జాబితాలో జస్ప్రీత్ బుమ్రా (12) అగ్రస్థానంలో ఉన్నాడు. ఆ తర్వాత అశ్విన్ (11), రవీంద్ర జడేజా (6) జడేజా ఉన్నారు. ఇక ఓవల్ టెస్ట్ మ్యాచ్ విషయానికి వస్తే టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఇండియా తొలి ఇన్నింగ్స్‌లో 224 పరుగులకు ఆలౌటైంది. కరుణ్ నాయర్ 57 పరుగులు చేసి టాప్ స్కోరర్?గా నిలిస్తే.. ఇంగ్లాండ్ పేసర్ అట్కిన్సన్ 5 వికెట్లు పడగొట్టాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లాండ్ 247 పరుగులకే పరిమితమైంది. సిరాజ్, ప్రసిద్ కృష్ణ తలో నాలుగు వికెట్లు పడగొట్టారు. దీంతో ఇంగ్లాండ్‌కు తొలి ఇన్నింగ్స్‌లో 23 పరుగుల స్వల్ప ఆధిక్యం దక్కింది. రెండో ఇన్నింగ్స్‌లో జైశ్వాల్ (118) సెంచరీతో కదం తొక్కడంతో ఇండియా 396 భారీ స్కోర్ చేసింది. టంగ్ ఐదు వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. 374 పరుగుల ఛేజింగ్?లో ఇంగ్లాండ్ 367 పరుగులకు ఆలౌటై 6 రన్స్ తేడాతో ఓటమి పాలైంది. తద్వారా ఐదు మ్యాచుల సిరీస్ 2%-%2తో సమం అయ్యింది. ఇంగ్లాండ్‌లో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లు

23 - జస్ప్రీత్ బుమ్రా (2021-22, 9 ఇన్నింగ్స్)
23 - మహమ్మద్ సిరాజ్ (2025, 9 ఇన్నింగ్స్)
19 - భువనేశ్వర్ కుమార్ (2014, 7 ఇన్నింగ్స్)
18 - జహీర్ ఖాన్ (2007, 6 ఇన్నింగ్స్)
18 - ఇషాంత్ శర్మ (2018, 9 ఇన్నింగ్స్)
18 - మహమ్మద్ సిరాజ్ (2021-22, 9 ఇన్నింగ్స్)

# ఇంగ్లాండ్ కిందకి.. ఇండియా పైకి: WTC లేటెస్ట్ పాయింట్స్ టేబుల్ ఇదే!





**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ తో ఓవల్ టెస్టులో విజయంతో టీమిండియా ఆండర్సన్- టెండూల్కర్ ట్రోఫీని 2-2 తో సమం చేసింది. అత్యంత ఉత్కంఠ భరితంగా సాగిన ఓవల్ టెస్ట్ లో 6 పరుగుల తేడాతో భారత జట్టు థ్రిల్లింగ్ విక్టరీ కొట్టింది. చివరి రోజు విజయానికి నాలుగు వికెట్లు అవసరం కాగా.. సిరాజ్ అద్భుత బౌలింగ్ తో టీమిండియా గెలిచింది. తొలి టెస్టు.. మూడో టెస్ట్ లో ఇంగ్లాండ్ విజయం సాధించగా.. రెండో టెస్ట్, ఐదో టెస్టులో భారత్ గెలిచింది. నాలుగో టెస్ట్ డ్రా గా ముగిసింది. ఐదు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ముగియడంతో ఇప్పుడు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్స్ షిప్ పాయింట్స్ టేబుల్ ఎలా ఉందో ఇప్పుడు చూద్దాం..

ఐదు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ను సమం చేసిన టీమిండియా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్స్ షిప్ లో మూడో స్థానానికి దూసుకెళ్లింది. ఐదు మ్యాచ్‌లలో రెండు విజయాలతో 28 పాయింట్లతో 46.66 శాతాన్ని సాధించింది. మరోవైపు ఇంగ్లాండ్ 26 పాయింట్లతో 43.33 శాతంతో నాలుగో స్థానానికి పడిపోయింది. ఇండియాతో లార్డ్స్ వేదికగా ముగిసిన మూడో టెస్టులో స్లో ఓవర్ రేట్ కారణంగా ఇంగ్లాండ్ కు 2025-27 స్టాండింగ్స్‌లో రెండు ఐసీసీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్లను ఇంగ్లాండ్ కోల్పోయింది. ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ రూల్స్ లో భాగంగా ఆర్టికల్ 16.11.2 ప్రకారం ఒక జట్టుకు ప్రతి తక్కువ ఓవర్‌కు ఒక పాయింట్ జరిమానా విధించబడుతుంది. ఇంగ్లాండ్ రెండు ఓవర్లు ఆలస్యం వేసిన కారణంగా రెండు పాయింట్లలో కొత్త విధించారు. వెస్టిండీస్‌పై ఆస్ట్రేలియా గత నెలలో మూడు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ను 3-0 తేడాతో విజయం సాధించిన తర్వాత అగ్రస్థానంలో కొనసాగుతుంది. శ్రీలంక (66.66) రెండో స్థానంలో ఉంది. బంగ్లాదేశ్, వెస్టిండీస్ వరుసగా ఐదు, ఆరో స్థానాల్లో నిలిచాయి. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ సైకిల్‌లో న్యూజిలాండ్, పాకిస్తాన్, సౌతాఫ్రికా ఇంకా ఎలాంటి మ్యాచ్‌లు ఆడలేదు. భారత్ తమ తర్వాత టెస్ట్ మ్యాచ్ ను అక్టోబర్ 2 నుంచి వెస్టిండీస్ పై ఆడనుంది.

# అతడొక నిజమైన యోధుడు.. టీమిండియా పేసర్‌పై రూట్ ప్రశంసలు






**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియాలో ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ జట్టు కోసం ఎంతలా పరితపిస్తాడో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎప్పుడు బౌలింగ్ ఇచ్చినా అలసిపోకుండా వేస్తాడు. రెస్ట్ లేకుండా మ్యాచ్ లు ఆడేందుకు సిద్ధంగా ఉంటాడు. ఈ ఏడాది ఆస్ట్రేలియాతో బోర్డర్- గవాస్కర్ ట్రోఫీలో అన్ని మ్యాచ్ లు ఆడిన సిరాజ్.. ఆ తర్వాత మొత్తం ఐపీఎల్ ఆడాడు. ఐపీఎల్ ముగిసిన వెంటనే ప్రస్తుతం ఇంగ్లాండ్ తో జరుగుతున్న ఐదు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో తన బెస్ట్ ఇస్తున్నాడు. సిరాజ్ పట్టుదలను ఇంగ్లాండ్ స్టార్ క్రికెటర్ జో రూట్ ప్రశంసించాడు. ఈ టీమిండియా పేసర్ పై పొగడ్తల వర్షం కురిపించాడు. ఇండియా, ఇంగ్లాండ్ ఐదో టెస్ట్ నాలుగో రోజు ఆట ముగిసిన తర్వాత సిరాజ్ గురించి రూట్ మాట్లాడాడు. " సిరాజ్ ఒక నిజమైన యోధుడు. ప్రతి జట్టు అలాంటి ప్లేయర్ ఉండాలని కోరుకుంటుంది. జట్టు కోసం తన 100 శాతం ఇస్తాడు. అతనికి తగిన గుర్తింపు ఇవ్వాలి. గొప్ప వ్యక్తిత్వం కలవాడు". అని సిరాజ్ పై రూట్ ప్రశంసలు వర్షం కురిపించాడు. ఓవల్ వేదికగా జరుగుతున్న ఐదో టెస్ట్ విషయానికి వస్తే తొలి ఇన్నింగ్స్ లో సిరాజ్ నాలుగు వికెట్లు పడగొట్టాడు. దీంతో ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ లో 247 పరుగులకే ఆలౌట్ అయింది. రెండో ఇన్నింగ్స్ లోనూ అద్భుతంగా బౌలింగ్ చేసిన సిరాజ్ 26 ఓవర్ల పాటు బౌలింగ్ చేసి రెండు వికెట్లు పడగొట్టాడు. ఓవల్ వేదికగా ఇంగ్లాండ్ తో జరుగుతున్న ఐదో టెస్టులో టీమిండియా అదిరిపోయే కంబ్యాక్ ఇచ్చింది. రూట్ (105), బ్రూక్ (111) సెంచరీలతో మ్యాచ్ మీద ఆశలు వదిలేసుకున్న మన జట్టు అదిరిపోయే ఆట ఆడింది. టీ విరామానికి ముందు బ్రూక్ ను ఔట్ చేసిన టీమిండియా ఆ తర్వాత చివరి సెషన్ లో బెతేల్ (5)తో పాటు సెంచరీ హీరో రూట్ (105)ను ఔట్ చేసి మ్యాచ్ లోకి వచ్చింది. ప్రస్తుతం ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్ లో 6 వికెట్ల నష్టానికి 339 పరుగులు చేసింది. క్రీజ్ లో ఓవర్ టన్ (0), జెమీ స్మిత్ (2) ఉన్నారు. ఇంగ్లాండ్ గెలవాలంటే మరో 35 పరుగులు చేయాలి.

# ఏంది సామి అరాచకం.. ఒక్క పాటతో ఈ రేంజ్ హైపా

ఏ సినిమాకైనా టీజర్, ట్రైలర్ తో హైప్ క్రియేట్ అవుతుంది. కానీ, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మాత్రం అందుకు పూర్తిగా భిన్నం. ఆయన లీడ్ రోల్ లో డైరెక్టర్ సుజిత్ తెరకెక్కిస్తున్న ఓజీ సినిమాకు వేరే లెవెల్ లో హైప్ క్రియేటైంది. అదంతా టీజర్ తోనో, ట్రైలర్ తోనో కాదు.. కేవలం ఒక్క పాటతోనే. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా నుంచి శనివారం ఓ పాట రిలీజైంది. ఇది సినిమాపై అంచనాలు అమాంతం పెంచేసింది. అలా తొలి పాటతో ఓజీ ప్రమోషన్లు షురూ అయ్యాయనే చెప్పుకోవాలి. అయితే ఆ పాట రిలీజ్ విషయంలో మేకర్స్ తొలి నుంచీ ఓ పక్కా ప్లాన్ ప్రకారం ముందుకెళ్లారు. శనివారం ఈ పాట రిలీజ్ చేస్తున్నామని చెప్పి.. మ్యూజిక్ డైరెక్టక్ థమన్ కొంతమేర సోషల్ మీడియాలో ప్రమోషన్స్ చేశారు. డైరెక్టర్ తో పాట లీక్ అయ్యిందని చేసిన ఫ్రాంక్ కాల్ ఇందులోని భాగమే. అలా పవర్ స్టార్ ఫ్యాన్స్ మూడ్ ను హరిహర వీరమల్లు రిజల్ట్ నుంచి బయట పడేశారు. ఈ విధంగా పాటపై ఫుల్ బజ్ క్రియేట్ చేశారు. మొదట్నుంచీ అంచనాలు ఉన్నట్లే థమన్ ఈ పాటను గ్రాండ్ గా డిజైన్ చేశారు. మ్యూజిక్, పాట లిరిక్స్, బీజీఎమ్ తో ఫ్యాన్స్ కు పూనకాలు తెప్పించారు. ఒక్క పాటతో సోషల్ మీడియాను షేక్ చేశారు. థమన్ అందించిన మ్యూజిక్ వేరే లెవెల్ ఉందంటూ ఫ్యాన్స్ సైతం ఫుల్ సాటిస్ఫై అయ్యారు. ఇక ఈ పాటకు థియేటర్లు బద్దలవడమే ఆలస్యం అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఈ పాటతో ఓజీ పై హై లెవెల్ బజ్ క్రియేట్ అయ్యింది. సోషల్ మీడియాలో పవన్ స్టార్ ఫ్యాన్స్ హంగామా వేరే లెవెల్ లో ఇంది. 24 గంటల్లోనే ఈ పాటకు 6.5 మిలియన్ వ్యూస్ వచ్చాయి. దీంతో ఇది టాప్ ట్రెండిగ్ లో కొనసాగుతోంది. మరోవైపు సూపర్ స్టార్ రజనీకాంత్ కూలీ సినిమా ట్రైలర్ కూడా నిన్నే రిలీజ్ అయ్యింది. ఆ ట్రైలర్ కు ధీటుగా ఈ ఓజీ పాట ట్రెండింగ్ లో ఉంది. ఇది చూసిన నెటిజన్లు ఏంది ఒక్క పాటతో ఇంత హైప వస్తుందా అని షాక్ అవుతున్నారు. ఇక ఈ పాట థియేటర్లలో రచ్చ రచ్చ చేస్తుందని ఇప్పటికే ఫ్యాన్స అంచనాలు పెంచుకుంటున్నారు. కాగా, సుజిత్ తెరకెక్కించిన ఈ సినిమా సెప్టెంబర్ 25న రిలీజ్ కానుంది. ఇందులో ప్రియాంక మోహన్ హీరోయిన్ గా నటిస్తుంది. థమన్ సంగీతం అందిస్తుండగా.. డీవీవీ దానయ్య నిర్మిస్తున్నారు.





ఐశ్వర్య రాజేష్ గోల్డెన్ ఆరా ప్రకాశవంతంగా మెరిసింది




దివ్య భారతి పసుపు రంగులో స్టన్స్ చేస్తూ, కింగ్‌స్టన్ యొక్క థ్రిల్స్‌కి జీవం పోసింది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com